విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందిరి హక్కు..

PEN SATTA Telugu Daily

సంపుటి : 4 | సంచిక :22 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 16 జూన్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool




# స్టార్టప్‌లకు.. పెట్టుబడులు పెట్టండి

**సింగపూర్ ప్రధాని, పలు సంస్థల ప్రతినిధులు, వెంచర్ క్యాపిటలిస్టులతో చంద్రబాబు వరుస భేటీలు**

**డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్ భాగస్వామ్య విస్తరణకు ప్రతిపాదన**

**యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వినతి**



రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించిన స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు వెంచర్ క్యాపిటలిస్టులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. అత్యుత్తమ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు సహకరించాలని కోరారు. సింగపూర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం చంద్రబాబు ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్, విదేశీ వ్యవహారాల మంత్రి వి.వి.ఎన్.బాలకృష్ణన్, భారత హైకమిషనర్ శిల్పక్ అంబులేతోపాటు వెంచర్ క్యాపిటలిస్టులతో వేరువేరుగా సమావేశమయ్యారు. వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ 'తయారీ రంగంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోంది. ఏపీలో 5వ జనరేషన్ ఫైటర్ జెట్‌లు సహా.. వివిధ రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయి. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. ఇక్కడి నుంచే క్వాంటమ్ కంప్యూటర్లను తయారు చేయబోతున్నాం. రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ, గూగుల్, అర్సెలార్ మిత్తల్ వంటి సంస్థల ఏర్పాటుకు వేగంగా అనుమతులు, భూములు కేటాయించాం. తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త విధానాన్ని ఏపీ అవలంభిస్తోంది. రాష్ట్రంలో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాం. ఏపీలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. శ్రీసిటీ లాంటి పారిశ్రామికవాడలు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. ఏపీలో 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. వాటిలో పెట్టుబడులకు అవకాశం ఉంది. ఏపీలో పౌర సేవలతో పాటు అన్ని అంశాలకూ సాంకేతికతను అనుసంధానించాం. అమరావతికి గ్లోబల్ విశ్వవిద్యాలయాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం'

వివరాలు 6లో..



## భారత అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రం

- లాంగ్ రేంజ్ క్రూయిజ్ క్షిపణి పరీక్ష సక్సెస్
- లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ
- ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ప్రయోగం
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో క్షిపణి రూపకల్పన
- భారత సుదూర లక్ష్య ఛేదన సామర్థ్యం పెరిగిందని వెల్లడి
- డీఆర్‌డీఓ బృందాన్ని అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి

- జయపురలో ఆందోళన చేస్తుండగా దాడి చేసిన గుర్తుతెలియని వ్యక్తులు
- అభిజిత్ దీప్కే చెంపపై కొట్టిన గుర్తుతెలియని వ్యక్తులు
- అభిజిత్ దీప్కేపై దాడి చేసిన వారిని చితకబాదిన కాక్రోచ్ పార్టీ కార్యకర్తలు

## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

- ఏఏఐబీ నివేదిక కోసమే ఎదురుచూస్తున్నాం
- ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనపై స్పందించిన కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
- ఈ దుర్ఘటనకు సంబంధించిన దర్యాప్తు తుదిదశలో ఉందని వెల్లడి




# పశ్చిమాసియాలో శాంతికి మార్గం

- అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ
- అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు ప్రకటన
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెర దించేందుకు అవగాహన
- హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు ప్రకటించిన ట్రంప్
- ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ.. శాంతి నెలకొనాలని ఆకాంక్ష



హైదరాబాద్

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు ముగింపు పలికే దిశగా అమెరికా, ఇరాన్‌లు ఒక అంగీకారానికి రావడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఘర్షణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించిందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణకు ఈ పరిణామం కీలకంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్య కార్యకలాపాలకు భరోసా

వివరాలు 2లో..



## ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్

- విదేశాంగ విధానంలో సమతుల్యత అవసరం: కాంగ్రెస్
- అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందాన్ని స్వాగతించిన కాంగ్రెస్
- పాకిస్తాన్ అంతర్జాతీయ స్థాయిలో ప్రభావం పెంచుకుందని జైరాం రమేశ్ వ్యాఖ్య

అమరవీరులను గుర్తించేందుకు

# 12 సంవత్సరాలు సరిపోలేదా?

- తెలంగాణ ఏర్పాటుపై మరోసారి స్పందించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్
- ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వెలిబుచ్చానని స్పష్టం
- తెలంగాణలో పార్టీకి మంచి భవిష్యత్తు ఉంటుందని నేతలకు హామీ



హైదరాబాద్

తెలంగాణ ఏర్పాటుకు ఏనాడూ జనసేన అడ్డు చెప్పలేదని ఆ పార్టీ అధినేత, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను విభజించిన తీరును చూసి మాత్రమే ఆవేదన వెలిబుచ్చానని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని విభజించిన నాటి నుంచి ఇవాళ్టికి కాంగ్రెస్ ధోరణి మారలేదని, కాంగ్రెస్ విభజన తీరు అసంతృప్తిని, అశాంతిని సృష్టించిందని పేర్కొన్నారు. ఢిల్లీలో పార్టీ నేతలతో

వివరాలు 2లో..



## కేవలం వ్యవస్థ వైఫల్యం కాదు

- కోట్ల మంది యువత కలలపై జరిగిన దాడి'
- పేపర్ లీకేజీపై రాహుల్ గాంధీ
- 'విద్యార్థులు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదు
- పైగా కలలు కన్నందుకు శిక్ష పడుతోంది'
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- మరోవైపు నీట్ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న ఎన్‌టీఏ

# మద్యం కుంభకోణం దర్యాప్తు అంతిమ లబ్ధిదారు వరకూ చేరుతుంది

## ఈ కేసు నుంచి ఎవరూ తప్పించుకోలేరు

## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



"వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం దేశంలోనే అతి పెద్దది. దర్యాప్తు అంతిమ లబ్ధిదారు వరకూ చేరుతుంది. ఈ కుంభకోణంలో భాగస్వాములైన వారెవరినీ వదిలిపెట్టేది లేదు" అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎక్సైజ్ శాఖ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "జగన్ పాలనలో మద్యం కుంభకోణం ద్వారా రూ.3,112 కోట్లు దోచుకున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శ్వేతపత్రంలో వెల్లడించాం. సిట్ దర్యాప్తులోనూ రూ.3,500 కోట్లకు పైగా కొల్లగొట్టారని తేలింది. ఈ కేసులో 52 మంది నిందితుల్ని గుర్తించారు. 17 మందిని అరెస్టు చేశారు. రూ.260 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేశారు. రూ.20 కోట్లు నగదు స్వాధీనం చేసుకున్నారు" అని వివరించారు. ప్రభుత్వంపై

వివరాలు 6లో..

# పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

-మొదటిపేజీ తరువాయి

కల్పించడంలో ఇది సానుకూల ఫలితాలు ఇస్తుందని భారత్ విశ్వసిస్తోందన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక అంతరాయానికి కారణమై, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి దారితీసిన పశ్చిమ ఆసియాలోని సంఘర్షణను ముగించడానికి అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదిరిన అవగాహనను స్వాగతిస్తున్నాం. ఈ అవగాహన అమలు ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి, నౌకాయాన, వాణిజ్య స్వేచ్ఛను నిర్ధారించడానికి సహాయపడుతుందని భారతదేశం ఆశిస్తోంది. మిగిలిన సమస్యలపై చర్చలు జరిగి, ఒక సుస్థిరమైన తుది ఒప్పందానికి రావాలని మేం ఎదురుచూస్తున్నాం."

### హర్మూజ్‌ను తిరిగి తెరిచే మార్గం

ఇదిలా ఉండగా వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య కీలక దౌత్యపరమైన ఒప్పందాన్ని ఆదివారం ప్రకటించారు. ఈ ఒప్పందం పశ్చిమాసియాకు శాంతి, భద్రతలను తీసుకురావడంతో పాటు ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి మార్గం సుగమం చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లను ప్రారంభించండి. చమురు ప్రవహించనివ్వండి" అంటూ ట్రూత్ సోషల్ వేదికగా ఆయన వ్యాఖ్యానించారు.

### తుది ఒప్పందం కోసం 60 రోజుల చర్చలు

ఈ ప్రకటన అనంతరం ఇరాన్ న్యాయ, అంతర్జాతీయ వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ ఘరీబాబాది కూడా శాంతి ఒప్పందాన్ని ధ్రువీకరించారు. శత్రుత్వాలకు



ముగింపు పలకడం, ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయడం, ఇరాన్‌కు చెందిన ఆస్తులను విడుదల చేయడం వంటి అంశాల అమలుపై స్పష్టత వచ్చిన తర్వాతే తుది ఒప్పందం కోసం 60 రోజుల చర్చల ప్రక్రియలో పాల్గొంటామని ఆయన తెలిపారు. అలాగే శాంతి ఒప్పందంపై శుక్రవారం స్విట్జర్లాండ్‌లో అధికారిక సంతకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

### శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం మద్దతు

ఈ పరిణామాలపై స్పందించిన భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్, అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన ఒప్పందాన్ని భారత్ స్వాగతిస్తోందన్నారు. "ఈ ఒప్పందంతో హర్మూజ్ జలసంధిలో నౌకాయానం నిరాటంకంగా కొనసాగుతుందని ఆశిస్తున్నాం. శాంతి, ప్రాంతీయ స్థిరత్వం కోసం చేపట్టే ప్రతి చర్యకు భారత్ మద్దతుగా ఉంటుంది. ఈ పరిణామాలను స్ఫూర్తిగా తీసుకుని రష్యా-ఉక్రెయిన్ కూడా శాంతి ప్రయత్నాల దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు.

### హర్మూజ్‌లో నౌకాయాన స్వేచ్ఛ

అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని ప్రపంచ నాయకులు సైతం స్వాగతించారు. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా ఈ పరిణామాన్ని సానుకూలంగా అభివర్ణించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇది అత్యంత అవసరమని పేర్కొంటూ, హర్మూజ్ జలసంధి గుండా నౌకాయాన స్వేచ్ఛను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు.

### అమెరికా, ఇరాన్ మధ్య చారిత్రాత్మక ఒప్పందం

అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం పశ్చిమాసియాలో స్థిరత్వాన్ని పునరుద్ధరించడమే కాకుండా, ప్రపంచ ఇంధన మార్కెట్లపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు, ఆర్థిక వృద్ధికి ఊతమివ్వడానికి, అలాగే ఇరాన్ అణు కార్యక్రమంపై కొనసాగుతున్న ఆందోళనలకు దౌత్యపరమైన పరిష్కారం దిశగా కీలక అడుగుగా నిలుస్తుందని అంతర్జాతీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

### వాషింగ్టన్-టెహ్రాన్ ఒప్పందంలో జాప్యం!

కాగా ఈ ఒప్పందం నేపథ్యంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దెబ్బతీయడానికి ప్రయత్నించారని ట్రంప్ ఆరోపించారు. లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి కారణంగానే వాషింగ్టన్-టెహ్రాన్ మధ్య ఒప్పందం కుదరడంలో జాప్యం జరిగిందని విమర్శించారు. 'ది న్యూయార్క్ టైమ్స్' ప్రతినిధులతో ఫోన్ సంభాషణ సందర్భంగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

# కేవలం వ్యవస్థ వైఫల్యం కాదు

పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు కేవలం ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యం మాత్రమే కాదని, కోట్ల మంది భారత యువతీయువకుల కలలపై జరిగిన దాడి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజస్థాన్?లోని కోటాలో త్వరలో జరగనున్న విద్యార్థి సదస్సుకు ముందు ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఎక్స్ వేదికగా హిందీలో ఓ పోస్టు పెట్టిన రాహుల్ గాంధీ, విద్యార్థులకు వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం లేదని, దానికి బదులుగా కలలు కన్నందుకు శిక్ష అనుభవిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. "దేశంలోని ప్రతి యువకుడికి నేను ఒక విషయం చెప్పాలని అనుకుంటున్నాను. ఈ రోజు ఈ దేశంలో మీరు పొందుతున్నది కష్టానికి తగిన ప్రతిఫలం కాదు. కలలు కనే ధైర్యం చేసినందుకు మీకు శిక్ష లభిస్తోంది. ప్రతి పేపర్ లీక్?, ప్రతి రద్దు అయిన పరీక్ష, ప్రతి నిలిచిపోయిన రిక్రూట్?మెంట్?- ఇవి కేవలం వ్యవస్థ వైఫల్యాలు మాత్రమే కాదు, కోట్లాది మంది విద్యార్థులపై జరిగిన దాడి. మీరు అలసిపోయారని నాకు తెలుసు. మీరు కోపంతో రగిలిపోతున్నారని కూడా తెలుసు. కానీ ఒక్కటి గుర్తుంచుకోండి. ప్రభుత్వం సమస్యలు వినడానికి నిరాకరించినప్పుడు, మీరు మీ స్వరాన్ని మరింత గట్టిగా వినిపించాలి. అందుకే నేను పిలుపునిస్తున్నాను. జూన్? 17న కోటాలో విద్యార్థుల గళం వినిపిద్దాం. మనమందరం కలిసి సింహగర్జన చేద్దాం. దాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయలేరు.ఇది కోటా నుంచి ప్రారంభమై, దేశంలోని ప్రతి మూలకు చేరుకుంటుంది." యువత భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం! ఇది యువత భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటమని, తాను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. మరోవైపు పేపర్ లీకేజీలు, పరీక్షల అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమానికి కాంగ్రెస్ పిలుపునిచ్చింది. ఇందుకోసం మొదటి దశలో రాహుల్ గాంధీ విద్యార్థి సదస్సులు ప్రారంభిస్తారని ప్రకటించింది. ఇందులో భాగంగానే మొదటి సదస్సు జూన్? 17న కోటాలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది.



రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు అందరినీ ఏకం చేయడం, బాధితులైన యువత తమ అనుభవాలను పంచుకోవడం కోసం ఒక వేదికను కల్పించడమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. వరుస పరీక్షల వైఫల్యాలు, పేపర్ లీక్ స్కామ్?ల విషయంలో ప్రభుత్వాన్ని జవాబుదారుగా మార్చడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది.

### రాహుల్ షెడ్యూల్ ఇదే!

రాహుల్ గాంధీ వరుసగా పెద్ద ఎత్తున విద్యార్థి సదస్సులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. జూన్ 17న కోటా, జులై 10న అలహాబాద్?, జులై 11న పట్నా, జులై 14న దిల్లీలో ఈ సదస్సులు జరగనున్నాయి. విద్యార్థులు, ఉద్యోగార్థులు, యువజన సంఘాలు, విద్యావేత్తలు, ఈ పరీక్షల కుంభకోణాల వల్ల నేరుగా నష్టపోయిన వారందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమే దీని లక్ష్యం. పేపర్ లీకేజీలు, పెరుగుతున్న పరీక్షల ఖర్చులు, పారదర్శకంగా ఉద్యోగాల నియామకాలు, సరైన విద్యావ్యవస్థను అందించడంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపి, కోట్లాది మంది భారత యువత భవిష్యత్తు ఎలా ప్రమాదంలో పడుతుందో అందరికీ తెలియజెప్పడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఈ ఉద్యమాన్ని చేపట్టింది. ఈ దేశవ్యాప్త ప్రచారం కోసం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్?ఎస్?యూఐ), యూత్ కాంగ్రెస్?, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు (పీసీసీ), జిల్లా కాంగ్రెస్ కమిటీలు, దేశవ్యాప్తంగా ఉన్న స్థానిక విభాగాల ద్వారా విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది.

### నీట్ అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్న ఎన్?టీఏ

మరోవైపు నీట్ అభ్యర్థులకు ఎన్?టీఏ చుక్కలు చూపిస్తోంది. ఈ నెల 21న నీట్? రీ-ఎగ్జామ్? జరుగుతుందని ప్రకటించారు. కానీ నీట్ పోర్టల్ మాత్రం మొరాయిస్తోంది. దీనితో అభ్యర్థులు అడ్మిట్ కార్డులు డౌన్?లోడ్ చేసుకోలేకపోయారు. దీనిలో ఎన్?టీఏ మరో లింక్?ను అందుబాటులోకి తెచ్చింది. అయితే అది కూడా సరిగ్గా పనిచేయలేదు. ఫీజ్ రీఫండ్ ఆప్షన్ మరోసారి తనిఖీ చేయండి అంటూ సందేశం కనిపించింది. కానీ బ్యాంకు వివరాల నమోదుకు వెళ్లే, పాత వివరాలు ఏమీ కనిపించడం లేదు. దీనితో రీఫండ్ అవసరం లేకపోతే ముందుకు వెళ్లాలని వెబ్?సైట్?లో సందేశం కనిపించింది. దీనితో రీఫండ్ ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు ఎన్?టీఏ ఈ ఎత్తుగడ వేసిందని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శలు గుప్పిస్తున్నారు.

### నిందితుడు అరెస్టు

కాగా, నీట్ అభ్యర్థుల పాస్?వర్డులు, పిన్?లను పోర్టల్ నుంచి దొంగిలించి వారి బ్యాంకు ఖాతాల నుంచి రీఫండ్? సొమ్మును కాజేస్తున్న నిందితుడిని అహ్మదాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనిని బిహార్?కు చెందిన 19 ఏళ్ల నవీన్? యాదవ్?గా గుర్తించారు. "బ్రూట్?-ఫోర్స్ అటాక్? ద్వారా నిందితుడు ఆయా ఖాతాల పాస్?వర్డులు, ఎన్?క్రిప్షన్ కీలు, పిన్?లు క్రాక్ చేశాడు. ఆ తర్వాత విద్యార్థుల ప్రొఫైల్?తో లింకైన బ్యాంకు ఖాతా వివరాలు తొలగించి, తన ఖాతా వివరాలు అప్?డేట్ చేశాడు. దీని వల్ల ఒక్కొక్క విద్యార్థులకు అందాల్సిన 17 వందల రూపాయలు అతని ఖాతాలో జమ అయ్యాయి. నిందితుడు 350 మందికి పైగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకోగా, అందులో సుమారు 150 ఖాతాలను యాక్సెస్? చేయగలిగాడు" అని పోలీసులు తెలిపారు.

# ఇజ్రాయెల్‌కు మోదీ సర్కార్ బ్లైండ్ సపోర్ట్

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. అయితే ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ పరిణామం భారత్ ఎదుర్కొంటున్న ఆర్థిక, విదేశాంగ సవాళ్లకు పూర్తి పరిష్కారం కాదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్, ప్రస్తుతం మళ్లీ ప్రాంతీయ, ప్రపంచ రాజకీయాల్లో ప్రభావాన్ని పెంచుకుంటోందని, ఇది భారత్‌కు సవాల్‌ను విసురుతోందని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జూన్ 19న జెనీవాలో ఒక ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందన్న సమాచారం సానుకూల పరిణామని జైరాం రమేశ్ అన్నారు. అయితే ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెలువడకపోయినా, ఈ చర్య ప్రాంతీయ స్థిరత్వానికి దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందాన్ని అమెరికా, ఇరాన్ మాత్రమే కాకుండా ఇజ్రాయెల్ కూడా గౌరవిస్తే పరిస్థితులు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. తాత్కాలిక ఒప్పందంగా ప్రారంభమైనా, భవిష్యత్తులో శాశ్వత శాంతి, సాధారణ సంబంధాల పునరుద్ధరణకు ఇది మార్గం సుగమం చేయాలని ప్రపంచవ్యాప్తంగా ఆకాంక్షలు ఉన్నాయని పేర్కొన్నారు.

### హర్మూజ్ తెరవడం భారత్‌కు ప్రయోజనం

ప్రపంచ చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే హర్మూజ్?ను పూర్తిస్థాయిలో తిరిగి తెరవబడితే భారత్‌కు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని జైరాం రమేశ్



అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంధన దిగుమతులపై ఆధారపడే భారత ఆర్థిక వ్యవస్థకు ఇది అనుకూల ప్రభావం చూపుతుందని తెలిపింది. అయితే, ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న నిర్మాణాత్మక సమస్యలకు ఈ పరిణామం ఒక్కటే పరిష్కారం కాదని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభానికి ముందే రూపాయి విలువపై ఒత్తిడి పెరిగిందని, డాలర్ల డిమాండ్-సరఫరా మధ్య అంతరం విస్తరించిందని గుర్తుచేశారు.

### ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలు

దేశీయ డిమాండ్ మందగించడం వల్ల ప్రైవేట్ పెట్టుబడులు బలహీనంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గత దశాబ్ద కాలంగా వాస్తవ వేతనాల్లో పెద్దగా పెరుగుదల లేదని ఆరోపించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.దీంతో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడకపోవడంతో పరిశ్రమల విస్తరణ కూడా ఆశించిన స్థాయిలో జరగలేదని విమర్శించారు. అదేవిధంగా చైనా నుంచి దిగుమతులను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పన్ను శాఖలు, దర్యాప్తు సంస్థలకు ఉన్న విస్తృత అధికారాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని కూడా ఆయన ఆరోపించారు.

### మోదీ విదేశాంగ విధానంపై విమర్శలు

ఇజ్రాయెల్ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ఇజ్రాయెల్‌కు మోదీ ప్రభుత్వం "గుడ్డి భక్తి"తో, బేషరతుగా మద్దతు ఇస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. "మోదీ తన వైఖరిని మార్చుకుంటారని ఆశించడం చాలా ఎక్కువ అవుతుంది. కానీ మానవతా దృక్పథం, భారతదేశం గతంలో అనుసరించిన విధానాలు మాత్రమే కాదు, దేశ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కూడా ప్రస్తుతం కనిపిస్తున్నదానికంటే మరింత సమతుల వైఖరి అవసరం" అని వ్యాఖ్యానించారు.

### పాకిస్థాన్ ప్రభావం పెరిగిందన్న కాంగ్రెస్

2008 ముంబయి ఉగ్రదాడుల అనంతరం భారత్ అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్‌ను ఒంటరిని చేయడంలో విజయం సాధించిందని జైరాం రమేశ్ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం పాకిస్థాన్ ప్రాంతీయ, అంతర్జాతీయ స్థాయిలో మళ్లీ ప్రభావాన్ని పెంచుకుంటున్నట్లు కనిపిస్తోందని అన్నారు. చైనాతో పాకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడటం భారత్‌కు కొత్త భౌగోళిక-రాజకీయ సవాళ్లను సృష్టిస్తోందన్నారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత విదేశాంగ విధానం మరింత చురుకుగా, సమతుల్యంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.

## భారత అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రం..



భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (ఱ=ఱూ) మరో కీలక మైలురాయిని అధిగమించింది. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణి (ా=ాూజవీ)ని సోమవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ ఫ్లైట్-టెస్ట్ నిర్వహించారు. ఈ ప్రయోగం నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తిగా చేరుకుందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా క్షిపణి గమనాన్ని పర్యవేక్షించినట్లు పేర్కొంది. ఈ విజయంతో సుదూర లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించే భారత సామర్థ్యం మరింత పెరిగినట్లయింది.రక్షణ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్‌తో పాటు భారత నౌకాదళం, వాయుసేనకు చెందిన ఉన్నతాధికారులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ా=ాూజవీ క్షిపణిని విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ బృందాన్ని, పరిశ్రమ భాగస్వాములను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.డీఆర్‌డీఓ ప్రయోగశాలలు, భారత పరిశ్రమ భాగస్వాములతో కలిసి ఈ క్షిపణిలోని అన్ని ఉపవ్యవస్థలను దేశీయంగానే అభివృద్ధి చేశాయి. బెంగళూరులోని ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ూణజు) నోడల్ లేబొరేటరీగా వ్యవహరించింది. ఈ విజయం 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో కీలక ముందడుగు అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెండు రోజుల క్రితమే డీఆర్‌డీఓ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (దీవీణ), యాంటీ-షిప్ క్షిపణులను వరుసగా పరీక్షించిన విషయం తెలిసిందే.

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి

రాజస్థాన్‌లో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేపై దాడి జరిగింది. నీట్‌తో సహా వివిధ జాతీయ పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జయపురలో సీజేపీ ఆందోళనలు చేపట్టింది. ఈ ఆందోళనలో పాల్గొన్న అభిజిత్ దీప్కేపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. అతని చెంపపై కొట్టారు. అభిజీత్‌ను కొట్టిన వ్యక్తులపై సీజేపీ కార్యకర్తలు మూకుమ్మడి దాడి చేశారు. "సీజేపీ నిరసన ప్రదర్శన సమయంలో కొందరు వ్యక్తులు అభిజీత్? దీప్కేపై దాడి చేసి, చెంపదెబ్బలు కొట్టారు. దీప్కే మద్దతుదారులు ఆయనను తమ భుజాలపై మోసుకెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. దాడి చేసిన వారిలో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నాం. తదుపరి విచారణ కొనసాగుతోంది" అని పోలీసులు తెలిపారు. ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న వివరాల ప్రకారం, దీప్కే నిరసన జరుగుతున్న స్థలానికి చేరుకోగానే, మద్దతుదారులు ఆయనను తమ భుజాలపైకి ఎత్తుకున్నారు. అదే సమయంలో గుంపులో ఉన్న కొందరు యువకులు ఒక్కసారిగా ఆయనపైకి దూసుకొచ్చి చెంపదెబ్బలు కొట్టారు. దీనితో దీప్కే మద్దతుదారులు సదరు నిందితులను పట్టుకొని, వారిపై ఎదురుదాడి చేశారు. దీనితో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఆ తర్వాత నిరసనకారులు అవినీతికి, పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ, ఈ సమస్యలపై తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

### ఇది పిరికితనానికి నిదర్శనం

ఈ ఘటనపై స్పందించిన అభిజీత్ దీప్కే, భౌతిక దాడులు పిరికితనానికి నిదర్శమని చెప్పారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై శాంతియుత మార్గంలో తమ గళాన్ని వినిపిస్తూనే ఉంటామని ఎక్స్ వేదికగా తెలిపారు. "భౌతిక దాడులు భయం, పిరికితనానికి సంకేతం. మేము శాంతియుతంగా మా గళాన్ని వినిపిస్తూనే ఉంటాం. నేను గాంధీ, అంబేడ్కర్ అనుచరుడిని. శాంతి, ప్రేమతో ఈ పోరాటాన్ని కొనసాగిస్తాను. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. "

### బొద్దింక వేషంలో ధర్నా

మరోవైపు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో దీపక్ శర్మ అనే సామాజిక కార్యకర్త వినూత్నంగా ధర్నా చేశాడు. గంగా, యమున నదుల్లోకి మురికి నీటికి వదలడాన్ని వ్యతిరేకిస్తూ, ప్రయాగ్‌రాజ్ మున్సిపల్ ఆఫీస్ ముందు, బొద్దింక డ్రస్ వేసుకొని నిరసన తెలిపాడు. "ఈ రెండు పవిత్ర నదుల్లోకి మురికి నీరు, విషపూరిత రసాయనాలు కలుస్తున్నాయి. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకే నేను బొద్దింక వేషం వేసుకొని నిరసన తెలిపాను. బృందావన్ నుంచి ప్రయాగ్‌రాజ్ సంగమం వరకు ఉన్న నదుల్లో మురికి నీరు కలవకుండా ఆపడంలో యూపీ జల్ నిగమ్, కాలుష్య నియంత్రణ బోర్డు, ప్రభుత్వ కార్యాలయాలు పూర్తిగా విఫలమయ్యాయి" అని దీపక్ శర్మ చెప్పారు. మథుర-బృందావన్ మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన ఓ లెటర్‌ను చూపిస్తూ, "మురుగు కాలువల నీటిని మళ్లించడం, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణ బాధ్యత అంతా యూపీ జల్ నిగమ్‌దేనని సదరు సంస్థ ఒప్పుకుంది. అయినప్పటికీ సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు పట్టించుకోకుండా, చాలా కాలువల మురికినీటిని నేరుగా యమునా నదిలోకి వదిలేస్తున్నారు. ఈ జల కాలుష్యం వల్ల త్రివేణి సంగమ ప్రాంతంలో పాడైపోతోంది. నీటిలోని చేపలు, ఇతర జీవాలు చనిపోతున్నాయి" అని దీపక్ శర్మ ఆవేదన వ్యక్తం చేశాడు. నదుల్లో మురికి నీరు కలవకుండా 100 శాతం అడ్డుకోవాలని, తప్పు చేసిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు 15 రోజుల్లోగా ఈ పని చేయాలని ఆయన కోరారు. ఈ లోగా సమస్యను పరిష్కరించకపోతే, తాను హైకోర్టుకు వెళ్తానని, ఈ ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్తానని హెచ్చరించారు.

## తుదిదశలో అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది దశలో ఉందని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌లను) కచ్చితంగా పాటిస్తూ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) త్వరలోనే తన తుది నివేదికను సమర్పించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ తుది నివేదిక కోసం తామంతా ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. "ఎయిర్ ఇండియా ాూ×-171 విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తు తుది నివేదిక కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. ఏఏఐబీ ఈ దర్యాప్తు ప్రక్రియను అనవసరంగా వేగవంతం చేయాలని అనుకోవడం లేదు. అంతర్జాతీయ దర్యాప్తు విధానాలను (ప్రోటోకాల్‌ను) చాలా కచ్చితంగా పాటించాలనుకుంటోంది. ఇది అంతర్జాతీయ దర్యాప్తు విధానంలోని ఏ దశనూ విస్మరించట్లేదు. ఏఏఐబీ విమాన ప్రమాదం దర్యాప్తుపై చాలా క్షుణ్ణంగా దృష్టి సారిస్తోంది. అందుకే కాస్త సమయం తీసుకుంటోంది. అయితే ఎయిర్ ఇండియా విమాన దుర్ఘటనకు సంబంధించిన దర్యాప్తు చివరి దశలో ఉండడంతో ఇటీవలే ఏఏఐబీ ఒక ప్రకటన విడుదల చేసింది. దర్యాప్తును పూర్తి చేసి, త్వరలోనే మాకు తుది నివేదికను ఏఏఐబీ సమర్పించవచ్చు."

### విమాన దుర్ఘటనలో 260 మంది మృతి

కాగా, గతేడాది జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా ాూ×-171 విమానం ప్రమాదానికి గురైంది. ఓ హాస్టల్ భవనంపై కుప్పకూలింది. ఈ ఘటనలో 229 మంది విమాన ప్రయాణికులు, 12 మంది సిబ్బంది, 19 మంది విద్యార్థులు సహా మొత్తం 260 మంది మరణించారు. ఈ ప్రమాదంలో విశ్వాస్ కుమార్ అనే వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్ పరిహారం ఇచ్చింది.

# నియోజకవర్గం నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం.







- విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ప్రశంసనీయం.
- ట్రిపుల్ ఐటీ లకు ఎంపి కైన విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**కొత్తపేట, పెన్ సత్తా, జూన్ 15:** నియోజకవర్గం నుంచి 39 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీలకు ఎంపిక కావటం గర్వకారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపి కైన విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సమావేశాన్ని ఏర్పరిచారు. సమావేశంలో విద్యార్థులను అభినందించి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. 100 రోజుల ప్రణాళిక వారి విజయానికి ఏ విధంగా కారణమైందో, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక విద్యావ్యవస్థలో వచ్చిన మార్పులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు మొదలైనవి ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగారు. విద్యార్థులు మాట్లాడుతూ గతంలో కన్నా భోజనం బాగుందని, తమకు ఇచ్చిన విద్యార్థి మిత్ర కిట్లు బాగున్నాయని చెప్పి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికల పై చర్చించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితో ప్రస్ఫుటంగా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడం అపూర్వమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థులు మరింత మంది ఆదర్శవంతంగా ముందుకు వెళ్లాలన్నారు. ట్రిపుల్ ఐటీ లో చదువుకున్నవారందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందుతారని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కొత్తపేట మండలం నుంచి 15 మంది, రావులపాలెం మండలం నుంచి 5 గురు, ఆత్రేయపురం మండలం నుంచి 11 మంది, ఆలమూరు నుంచి 8 మంది మొత్తం నియోజకవర్గ నుంచి 39 మంది ట్రిపుల్ ఐటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు తమ కృషిని మరింతగా కొనసాగించి భవిష్యత్తులో ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. తాను ఇప్పటికే నాలుగో సారి శాసనసభ్యునిగా పనిచేస్తున్నానని, మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనప్పుడు అప్పట్లో పాఠశాలలు, హాస్టళ్ల భవనాలు కూడా సరిగా లేని పరిస్థితి ఉండేదని, 1995 లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పాఠశాలలు అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారన్నారు. కౌన్సిలింగ్ విధానంలో మార్పులు తెచ్చారన్నారు. విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆ విధంగా విద్యావ్యవస్థ ముందడుగు వేసిందన్నారు. మరలా ఇప్పుడు విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతల స్వీకరించిన తర్వాత విద్యావ్యవస్థలో అనేక గుణాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఉపాధ్యాయుల నియామకాలతో పాటు, నాణ్యమైన బోధనను అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100 రోజుల ప్రణాళిక అద్భుతాలు సృష్టించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపరచాల్సిన అంశాలపై విద్యార్థులతో చర్చించారు. ఆయా అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చూస్తానని వారితో అన్నారు.

## అచ్యుతాపురం సెజ్‌లో యోగా దినోత్సవ వేడుకలు.

- యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుదల
- జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్







**అచ్యుతాపురం, పెన్ సత్తా, జూన్ 15:** 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అచ్యుతాపురం సెజ్ లోని వన్ స్టాప్ సెంటర్‌లో సోమవారం పారిశ్రామిక కార్మికులతో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గడంతో పాటు ఆరోగ్యవంత మైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని తెలిపారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, మహిళలు, యువత కలిసి యోగా ఆసనాలు నిర్వహించి యోగా ప్రాముఖ్యత పై అవగాహన పెంపొందించుకున్నారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, సెజ్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

- దివ్యాంగ పిల్లలు భగవంతుని ప్రతినిధులు, వారి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మంత్రి
- దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం .
- ప్రతి ప్రత్యేక అవసరాల పిల్లవాడికి అండగా ప్రభుత్వం నిలుస్తుంది.
- ఉద్యోగాల్లో 4%, ఉన్నత విద్యలో 5% రిజర్వేషన్ తో దివ్యాంగుల భవిష్యత్తుకు బలమైన భరోసా కల్పిస్తున్నాం మంత్రి

















**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 15:--** ధర్మవరం పట్టణం లోని ఎల్.సి.కె పురం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొని లబ్ధిదారులకు వీల్‌చైర్లు, హియరింగ్ ఎయిడ్స్, సీపీ చైర్లు, రోలేటర్లు, బ్రెయిలీ స్లేట్లు, ట్రైసైకిళ్లు, లెర్నింగ్ కిట్లు తదితర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల గురించి మన సమాజం మరింత సున్నితంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. మనిషికి ఎన్నో కోరికలు, ఆశలు, ఆలోచనలు ఉంటాయి. కానీ దివ్యాంగ పిల్లల మనసు మాత్రం అత్యంత స్వచ్ఛ మైనది. ఎవరి కైనా అన్యాయం చేయాలి, మోసం చేయాలి, కుట్ర చేయాలి అనే ఆలోచనలు వారికి ఉండవు. అందుకే భగవంతుడు ఈ పిల్లలను తన ప్రతినిధుల్లా సమాజంలోకి పంపాడేమో అనిపిస్తుందన్నారు. వారి నిర్మల మైన మనసును చూసి మనం కూడా మంచి మార్గంలో నడవాలి అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దివ్యాంగుల పట్ల చూపిన గౌరవాన్ని మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతంలో వికలాంగులు అని పిలిచేవారని, కానీ ప్రధానమంత్రి మోదీ వారిని దివ్యాంగులు అని సంబోధించి వారికి గౌరవప్రద మైన గుర్తింపును ఇచ్చారని అన్నారు. అది కేవలం పదబంధ మార్పు మాత్రమే కాకుండా, ప్రభుత్వ ఆలోచనలో వచ్చిన గొప్ప మార్పుకు సంకేతమని వివరించారు. దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు గణనీయంగా పెరిగాయని మంత్రి తెలిపారు. 2013-14లో రూ.338 కోట్లుగా ఉన్న బడ్జెట్, 2025-26 నాటికి రూ.1,750 కోట్లకు పెరిగింది అని చెప్పారు. అంటే దాదాపు రూ.1,400 కోట్లకు పైగా అదనంగా దివ్యాంగుల శ్రేయస్సు కోసం కేటాయించబడిందన్నారు. అలింకో (ఆర్టిఫిషల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా) ద్వారా అనేక రకాల సహాయక ఉపకరణాలు అందిస్తున్నట్టు మంత్రి వివరించారు. శారీరక, మానసిక ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు వీల్ చైర్లు, హియరింగ్ ఎయిడ్స్, సీపీ చైర్లు, రోలేటర్లు, క్రచెస్, బ్రెయిలీ స్లేట్లు, లెర్నింగ్ కిట్లు, ఫోల్డింగ్ వాకర్స్ వంటి ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన నాణ్యత మెరుగు పడుతోందన్నారు. సమగ్ర శిక్ష -- శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో సిడబ్ల్యూఎస్ఎన్(చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్) పిల్లలకు ఏడిఐపి పథకం కింద ఉపకరణాలు అందిస్తున్నారని చెప్పారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 508 మంది లబ్ధిదారులకు ఈ కార్యక్రమం కింద ఉపకరణాలు అందజేస్తున్నట్టు వెల్లడించారు. ధర్మవరం నియోజకవర్గానికి ప్రత్యేకంగా వచ్చిన ఉపకరణాల వివరాలు ఇలా ఉన్నాయని పేర్కొన్నారు:వీల్ చైర్లు -- 31, హియరింగ్ ఎయిడ్స్ -- 11, సీపీ చైర్లు -- 21, రోలేటర్లు -- 8, బ్రెయిలీ స్లేట్లు -- 4, ట్రైసైకిళ్లు -- 2, లెర్నింగ్ కిట్లు / టావీ -- 81, ఫోల్డింగ్ వాకర్స్ -- 3, మొత్తం 161 ఉపకరణాలు ధర్మవరం నియోజకవర్గానికి అందాయని మంత్రి తెలిపారు. మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు కూడా మంత్రి వెల్లడించారు: ధర్మవరం -- 42 మంది లబ్ధిదారులు, 58 ఉపకరణాలు, బత్తలపల్లి -- 16 మంది, 18 ఉపకరణాలు, తాడిమర్రి -- 9 మంది । 9 ఉపకరణాలు, మొత్తం 134 మంది లబ్ధిదారులకు 161 ఉపకరణాలు అందజేస్తున్నామని చెప్పారు. ప్రత్యేక అవసరాల పిల్లల్లో చాలామందికి అసాధారణ ప్రతిభ ఉంటుందని మంత్రి అన్నారు. వారిని సరైన దిశలో తీర్చిదిద్దితే అద్భుతాలు సృష్టిస్తారు అన్నారు. అందుకే ఉద్యోగాల్లో 3% ఉన్న రిజర్వేషన్‌ను 4%కి, ఉన్నత విద్యలో 3% నుంచి 5%కి పెంచినట్టు చెప్పారు. 2014కి ముందు దేశవ్యాప్తంగా 7 లక్షల ఉపకరణాలు మాత్రమే పంపిణీ అయితే, గత 12 ఏళ్లలో 38 లక్షల మందికి పైగా లబ్ధి చేకూరేలా 32 లక్షలకు పైగా అదనపు ఉపకరణాలు పంపిణీ చేసి రూ.2800 కోట్లకు పైగా ఖర్చు పెట్టారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దివ్యాంగ పిల్లల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. భవితా కేంద్రాలు, ఆటిజం సపోర్ట్ సెంటర్లు, ఫిజియోథెరపీ సేవలు, ప్రత్యేక మరుగుదొడ్లు, సమాన విద్యా అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఆర్బిఎస్కె (రాష్ట్ర బాల స్వాస్థ్య కార్యక్రమం) ద్వారా ఆరు నెలల పిల్లల నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పుట్టుకతో వచ్చే లోపాలు, పెరుగుదల సమస్యలు, వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు 4 డి స్క్రీనింగ్ ద్వారా 44 రకాల సమస్యలను గుర్తించే వ్యవస్థ ఉందన్నారు. రాష్ట్రంలో 36 డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్స్ పనిచేస్తున్నాయని, చిన్న వయసు లోనే సమస్యలను గుర్తించి చికిత్స అందించడం ద్వారా పిల్లలను సాధారణ జీవనానికి తీసుకురావచ్చని చెప్పారు. క్లెఫ్ట్ లిప్, క్లెఫ్ట్ ప్యాలెట్, ఎదుగుదల లోపాలు, నడక సమస్యలు వంటి వాటికి చికిత్స అందుతోందన్నారు. ఇప్పటికే 68 లక్షల మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, గత సంవత్సరం 40 వేల మందిలో ప్రత్యేక సమస్యలు గుర్తించి చికిత్స అందించామని మంత్రి వెల్లడించారు. ధర్మవరం నియోజకవర్గంలో కూడా దివ్యాంగుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అని తెలిపారు. మా సంస్కృతి సేవా సమితి ద్వారా ధర్మవరం నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. సంస్కృతి సేవా సమితి ద్వారా 212 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, కృత్రిమ అవయవాలు అందించామని, ఇందుకు రూ.1.5 కోట్లు ఖర్చు అయ్యిందన్నారు. ఈ విధంగా లబ్ధిదారులపై ఒక్క పైసా భారం లేకుండా పూర్తిగా ఉచితంగా అందించాం. సేవ చేయడమే మా లక్ష్యం అని మంత్రి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసం పెరిగిందని, ఓపీ సంఖ్య 18--25% పెరిగిందని చెప్పారు. డాక్టర్లు, మందులు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీలు కూడా ఉచితంగా అందిస్తున్నాం అని మంత్రి చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చయ్యే చికిత్సలు ఇక్కడ ఉచితంగా అందుతున్నాయని పేర్కొన్నారు. అలాగే సంస్కృతి సేవా సమితి సహకారంతో ఖరీదైన కంటి చికిత్సలను కూడా ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. శ్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల వారి ఆర్థిక స్వావలంబన పెరిగిందన్నారు. ఇప్పటివరకు 78 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయని తెలిపారు. దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో దాదాపు 5 కోట్ల ప్రయాణాలు నమోదయ్యాయని చెప్పారు. ఒక కుటుంబాన్ని నిర్మించేది మహిళ... ఒక సమాజాన్ని నిర్మించేది కూడా మహిళే. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం ద్వారా కుటుంబం బలపడుతుంది అని మంత్రి పేర్కొన్నారు. చివరగా మంత్రి మాట్లాడుతూ... తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమిని ప్రజలు నమ్మి అధికారంలోకి తీసుకువచ్చారు. ఆ విశ్వాసానికి తగినట్లుగా ప్రతి వర్గానికి అండగా నిలుస్తాం. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ ప్రజల అవసరాలు గుర్తించి వాటిని తీర్చడం మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఐఇడి కోఆర్డినేటర్ పుల్లన్న, ఎంఈవోలు రాజేశ్వరి, గోపాల్ నాయక్, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి మంత్రి సవిత.







**పెనుకొండ, పెన్ సత్తా, జూన్ 15:** నియోజకవర్గ పరిధి లోని 5 మండలాల్లో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జూన్ 15, 2026 నుండి ప్రారంభమవుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిసిన్ -ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ప్రతి ఓటు అత్యంత కీలకమని, ప్రభుత్వం నియమించిన బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికి వెళ్లి నిర్వహించే సర్వేలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పాల్గొనాలని సూచించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు బూత్ ఇన్‌చార్జిలు తమ తమ బూత్ పరిధి లోని ప్రతి ఇంటికి చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే క్లస్టర్ ఇన్‌చార్జిలు యూనిట్, బూత్ ఇన్‌చార్జిల హాజరును పర్యవేక్షించి, ఎక్కడైనా లోపాలు కనిపిస్తే వెంటనే మండల నాయకత్వానికి మరియు పార్టీ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఈ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో చురుకుగా పాల్గొనాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు కెమికల్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి గనిశెట్టి.

- మృతుడి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.
- ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి డిమాండ్.




**పరవాడ, పెన్ సత్తా, జూన్ 15:** ఫార్మసిటీలో విష్ణు కెమికల్ పరిశ్రమలో సోమవారం మధ్యాహ్నం నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు మృతి చెందడం దురదృష్టకరమని వెంటనే సమగ్ర విచారణ చేసి మృతిని కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఫార్మసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పరిశ్రమ గేటు వద్ద మాట్లాడుతూ వలస కార్మికులకు విజయ విధమైన రక్షణ చర్యలు చేపట్టడం లేదని భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని కార్మిక కుటుంబానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ లేబర్ అధికారు...

# నల్లబెల్లి ప్రసాద్‌కు ఏబీవీపీ విశాఖపట్నం జిల్లా కన్వీనర్ బాధ్యతలు.



**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 15:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఈనెల 11,12,13,14 తెనాలిలో జరిగినటువంటి ప్రాంత అభ్యాసవర్గ సమావేశంలో నల్లబెల్లి ప్రసాద్‌ను నూతన విశాఖపట్నం జిల్లా కన్వీనర్‌గా రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నల్లబెల్లి ప్రసాద్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశంలోని అతి పెద్ద విద్యార్థి సంఘం అని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కై నిరంతరం కృషి చేస్తానని. విద్యార్థుల హక్కుల పరి రక్షణతో పాటు యువతలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు అహర్నిశలు కష్టపడతానని పేర్కొన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా గుర్తింపు పొందిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి విశాఖపట్నం జిల్లా కన్వీనర్ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హాకీ క్రీడాకారిణి గీతాశ్రీ కి ఉపమాకలో ఘన సన్మానం





**నక్కపల్లి, పెన్ సత్తా, జూన్ 15:**అండర్ 18 అంతర్జాతీయ హాకీ ఆసియా కప్ లో భారతదేశం తరుపున పాల్గొని కాంస్య పతకం సాధించిన నమ్మి గీతాశ్రీ కి ఉపమాక సచివాలయంలో ఘన సన్మానం జరిగింది. భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి ఉపమాక గ్రామాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన గీతాశ్రీ ని సోమవారం ఉపమాక సచివాలయం వద్ద నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి బుజ్జి తో పాటు పలువురు పెద్దలు గీతాశ్రీని అంతర్జాతీయ స్థాయి లో ఆడేలా ప్రోత్సహించిన హాకీ కోచ్ లు సూరిబాబు , రామచంద్రరావు, అప్పారావు, తాతాజీ లను గీతాశ్రీ తల్లితండ్రులు ను ఘనంగా సత్కరించడం జరిగింది. నక్కపల్లి లో హాకీ అభివృద్ధికి తనవంతు సహాయం గా నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి రూ.10000లు జనసేన నాయకులు తోట అప్పారావు రూ.5000లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డి. రాంబాబు, ఎన్ హరిప్రసాద్, కొప్పిశెట్టి శ్రీను, కోరుకొండ వరహాలరావు, యలమంచిలి రమణబాబు, జోగారావు, శ్రీను,చంద్రరావు,తోలేటి శ్రీను, గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు దవరసింగి సన్యాసిరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, గొర్ల శ్రీను, అప్పలాచారి, పాము గణేష్,గుద్దటి సత్యనారాయణ, గొర్ల రవి, గొర్ల శ్రీను, మనబాల బుజ్జి, మామిడి బాబ్జి, మొల్లి నాని, ఉలిసి చంద్రరావు మరియు ఉపమాక పంచాయతీ పెద్దలు, ప్రజలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఐఐఐటి లో సీట్లు సాధించిన బిఎస్సార్ విద్యార్థినులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు.

## విద్యార్థుల ఉన్నత చదువులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం మంత్రి సత్యకుమార్ యాదవ్.



**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 15:** ధర్మవరం పట్టణం లోని బిఎస్సార్ పాఠశాలకు చెందిన 15 మంది బాలికలు నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు ఐఐఐటి ల్లో సీట్లు సాధించడం ఎంతో గర్వకారణమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు అన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఐఐఐటీ కు ఎంపి కైన విద్యార్థినులను, అలాగే పాఠశాల హెడ్ మాస్టర్ జ్యోతిలక్ష్మి ని మంత్రి ప్రత్యేకంగా అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రతిభతో ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు సాధించడం సమాజానికి ప్రేరణ అని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితులు, సామాజిక పరిస్థితులు ఏవైనా సరే, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి, వారి సంస్కృతి సేవా సమితి ద్వారా చేపడుతున్న యువత సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. 5 వేల మందితో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 2,400 మంది యువతి--యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. అలాగే మా సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 25 మంది యువతులకు లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా ఉచిత శిక్షణతో పాటు, వసతి సౌకర్యం అందిస్తున్నామని చెప్పారు. అదే విధంగా 12 మంది యువతులకు ఉచిత బ్యాంక్ కోచింగ్, వసతి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా స్కిల్ డెవలప్ మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌తో కలిసి ప్రతి నెల నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాల ద్వారా మరో 2,066 మంది యువతి--యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని వివరించారు.

విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మీకు ఏ విధమైన సహాయం కావాలన్నా నేను, మా సంస్కృతి సేవా సమితి ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. మీరు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి. భవిష్యత్తులో మీరు మరింత ముందుకు వెళ్లేందుకు అవసరమైన సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉంటాం అని హామీ ఇచ్చారు. ధర్మవరం నుంచి మరింత మంది విద్యార్థులు ఐఐటి, ఐఐఐటి, యెన్ఐటి, ఐఏఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి కూడా అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.

# 32 ఎకరాల భూ కబ్జా యత్నం..








## 17 మంది పై చర్యలకు డీఐజీకి ఫిర్యాదు

**అచ్యుతాపురం, పెన్ సత్తా, జూన్ 15:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో 32.48 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారంటూ 17 మంది పై చర్యలు తీసుకోవాలని డీఐజీకి ఫిర్యాదు అందించారు. విశాఖపట్నం ఓల్డ్ గాజువాకకు చెందిన లాలం దేవుడమ్మ సోమవారం విశాఖపట్నం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు ఫిర్యాదు చేశారు. దుప్పుతూరు, భోగాపురం గ్రామాల పరిధిలో తమ ఆధీనంలో ఉన్న 32.48 ఎకరాల భూమిని పి.ఆర్.ఎస్ నాయుడు, పెతకంశెట్టి నాగసూర్య మణి, పెతకంశెట్టి లావణ్యతో పాటు మొత్తం 17 మంది అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేర్కొన్న వ్యక్తులు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని, భూ కబ్జాదారులని, గతంలో నేర చరిత్ర కలిగినవారని ఫిర్యాదులో దేవుడమ్మ ఆరోపించారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 300-ఏ ప్రకారం తమ ఆస్తిని పరిరక్షించాలని, నిందితుల పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. డీఐజీ కార్యాలయంలో ఫిర్యాదు స్వీకరించి, పిర్యాదు దారులకు స్టాంప్ తో రసీదు అందజేశారు.






# జగన్నాథపురం గ్రామంలో ఉపముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**చింతకాని పెన్ సత్తా, జూన్ 15:** ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని జగన్నాథపురం గ్రామ శాఖ నాయకులు మరియు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క సేవలు రాష్ట్ర ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, రైతుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో.. సర్పంచ్ తాళ్లూరి స్వప్న, మత్కే పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున.,ఉప సర్పంచ్ అలవాల శ్రీదేవి,వార్డు సభ్యులు గమ్మిడి శ్రీను, తన్నీరు రమాదేవి,కొత్తపెల్లి నరసమ్మ,గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు. తాళ్లూరి రమేష్,



మండేపూడి కిషన్ రావు,సింగ్ కిషోర్, కాశీమాల లక్ష్మణ్,గుడిపూడి నరసింహారావు, వజ్రాల వెంకటేశ్వర్లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ, గమ్మిడి ప్రసాద్,ఎస్కే సైదా,అలవాల వెంకటేశ్వర్లు, ఎర్రమల రామనాథం, రాము. తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర సేవలందించడమే లక్ష్యం.



జిల్లా కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 15:** ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్ఓ పద్మావతితో కలిసి ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక సదుపాయాలు, రెవెన్యూ మరియు ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజల సమస్యలను కేవలం నమోదు చేయడం కాకుండా, వాటి పరిష్కారానికి నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు.

శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించగల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు .

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడం లక్ష్యమని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

ప్రజావాణిలో అందిన కొన్ని వినతులు:

టేకులపల్లి మండలం మొక్కంపాడు తండాకు చెందిన భూక్య సుమన్ తాను జన్మతః దివ్యాంగుడినని, అద్దె ఇంటిలో నివసిస్తూ జీవనం సాగించడం కష్టతరంగా మారిందని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తదుపరి చర్యల కోసం గృహ నిర్మాణ శాఖ పీడీకి ఎండార్స్ చేశారు.

మణుగూరు మండలం కొండాయిగూడెం గ్రామానికి చెందిన బట్ట కృష్ణవేణి తన కుమార్తె దివ్యశ్రీ ఆరో తరగతి ప్రవేశం కోసం గురుకుల ప్రవేశ పరీక్ష రాసినప్పటికీ సీటు రాలేదని, తమ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్థోమత లేదని పేర్కొంటూ గురుకుల పాఠశాలలో సీటు మంజూరు చేయాలని దరఖాస్తు చేశారు. దీనిపై తగు చర్యల కోసం ఆర్‌సీఓ, సోషల్ వెల్ఫేర్‌కు ఎండార్స్ చేశారు.

సుజాతనగర్ మండలం చిమ్న తండా గ్రామానికి చెందిన భూక్య సేవ తన తండ్రి 2010లో మరణించారని, మరణ ధ్రువీకరణ పత్రం కోసం పలుమార్లు మీ సేవలో దరఖాస్తు చేసినప్పటికీ తిరస్కరణకు గురవుతోందని తెలిపారు. ఈ కారణంగా తన తండ్రి పేరిట ఉన్న భూమిని తన పేరుపై మార్చుకోలేకపోతున్నానని, సమస్య పరిష్కరించి మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యల కోసం సుజాతనగర్ తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.

ములకలపల్లి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన స్వప్న తనకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, పూర్తిగా వర్షాధార సాగుపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నానని, బోరు మరియు విద్యుత్ సదుపాయం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. దీనిని పరిశీలించిన కలెక్టర్ తదుపరి చర్యల కోసం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు.

ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామ పరిధిలోని బాలాజీ తండాకు చెందిన భానోత్ అనూష తనకు సంబంధించిన రెండు వేర్వేరు భూముల భూభారతి రిజిస్ట్రేషన్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు చర్యల కోసం సంబంధిత ధరణి అధికారులకు ఎండార్స్ చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను పరిశీలిస్తున్న హౌసింగ్ చీఫ్ ఇంజనీర్

చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్



**గరిడేపల్లి పెన్ సత్తా, జూన్ 15:**మండల కేంద్రంలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డితో కలిసి పరిశీలించారు లబ్ధిదారులు త్వరగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని వారు అన్నారుమరియు ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ సిద్ధార్థ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హౌసింగ్ జంగయ్య హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ యోగి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురశీ అంజన్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్య నాయకులు సర్పంచ్ సలహాదారులు మేకపోతుల అఖిల్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శి గుగులోతు నాగేశ్వరావు పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు

## మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో "శ్రీ మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు.



**చింతకాని పెన్ సత్తా, జూన్ 15: ప్రతినిధి.** చింతకాని మండల కేంద్రంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టిక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది, చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో శామాకూరి ఉమా మహేశ్వరావు రక్తదానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కన్నీబోయిన గోపి యాదవ్, ూవీజ చైర్మన్ అంబటి , మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్, కిలారి మనోహర్ , ంౠ ఖాసీం, వంగూరి రమేష్, నిమ్మతోట ముత్తయ్య, కాశీమాల కిరణ్ కుమార్, మోచర్ల చంద్రశేఖర్, కొండమీది నాగరాజు ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు

## మాల ఉపకులాలాలకు భవిష్యత్తు మాయజలం,



మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు మల్లేశం

**చేగుంట పెన్ సత్తా, జూన్ 15:** :తెలంగాణలో 2025 ఏప్రిల్ 14 నుంచి అమలులోకి వచ్చిన ఎస్సి సబ్-క్లాసిఫికేషన్ రోస్టర్ విధానం మాల సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తోందని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మాల , మాల ఉప కులాలు కలిసి అదనపు కలెక్టర్ నగేష్ కు వినతి పత్రం సమర్పించారు. మాల మహానాడు అధ్యక్షులు మాసాయిపేట మల్లేశం మాట్లాడుతూ... రోస్టర్ పాయింట్ మాయ జాలం వల్ల మాల మాల ఉపకులాలకు భవిష్యత్తు మాయం కాబోతోంది అని అన్నారు. 100 పాయింట్ల రోస్టర్‌లో ఎస్సి గ్రూప్-××× (మాల)కు మొదటి అవకాశం 22వ పాయింట్ వద్ద మాత్రమే ఉండటంతో, 22 పోస్టుల కంటే తక్కువ ఉన్న నియామకాలలో మాల అభ్యర్థులకు ఒక్క పోస్టు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. చిన్న శాఖలు, చిన్న నోటిఫికేషన్లలో మాలలకు అవకాశాలు పూర్తిగా కోల్పోతున్నాయని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ప్రతి నియామకంలో సైక్లిక్ రోస్టర్ అమలు చేయాలని, అన్ని శాఖల్లో 100 పాయింట్ల రోస్టర్‌ను తప్పనిసరి చేయాలని, జిల్లా వారీ కాకుండా రాష్ట్ర స్థాయి సింగిల్ రోస్టర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 22వ పాయింట్ సమస్యను పరిష్కరించి, కోల్పోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం. మాల మాల ఉపకులాల జనాభా లెక్కలు తప్పుగా జరిగింది అని అన్నారు. ఈ రోస్టర్ విధానం ఇలాగే కొనసాగితే మాలల భవిష్యత్తు ప్రమాదంలో పడనుంది అని అన్నారు. మాలలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి అత్యవసర క్యాబినెట్ ఏర్పాటు చేసి రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని డిమాండ్ చేశారు. మాల , మాల ఉప ఉద్యోగులు విద్యార్థులు , సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లా సుధాకర్ , సూపర్డెంట్ యాదయ్య , సూపర్డెంట్ సత్యం , జిల్లా అధ్యక్షులు మాల మహానాడు మాసాయిపేట్ మల్లేశం, ఎల్లం సంజీవులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 15:**భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్,నర్రా రాము అరికెల్ల తిరుపతి రావు, భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బండారు నాగేశ్వరరావు, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము యూత్ నాయకులు గాడి విజయ్,జమిర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## చదువుల తల్లికి అండగా చిరాగ్ ఫౌండేషన్..




**పెన్ సత్తా, జూన్ 15:** అక్షరాల వెలుగులు పంచుకోవాల్సిన బడి గది.. ఉన్నది ఒకటే కావడంతో విద్యార్థులు పడ్డ అవస్థలు అన్నీ ఇన్నీ కావు. కానీ, ఒకప్పటి ఆ బడి కష్టాలు ఇప్పుడు ఆ విద్యార్థులకు ఉండకూడదని ఒక మంచి మనసు ముందుకు వచ్చింది. అదే 'చిరాగ్ ఫౌండేషన్ ఖూూ'.

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం తాటి వారి వేంపల్లి పాఠశాలలో . తరగతి గదుల కొరతను గమనించిన చిరాగ్ ఫౌండేషన్, సుమారు రెండు లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదిని నిర్మించి, విద్యార్థుల కళ్ళలో ఆనందాన్ని నింపింది.

ఈ స్ఫూర్తికి పునాది వేసింది. ఒక చిన్ననాటి స్నేహం. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆలూరు శృతిక్ రెడ్డి తండ్రి ప్రసాద్ రెడ్డి , తమ చిన్నతనంలో బుధరావుపేటలో బడి లేక పడ్డ ఇబ్బందులను గుర్తు చేసుకున్నారు. 'నేను పడ్డ కష్టం, ఏ విద్యార్థి పడకూడదు' అన్న ఆ తండ్రి ఆశయం, తన కొడుకు శృతిక్ రెడ్డి ద్వారా ఈ రూపంలో సాకారమైంది. తన చిన్ననాటి మిత్రుడు కాట్లోజు వెంకట నారాయణ చారి అందించిన సమాచారంతో, ఈ పాఠశాల అభివృద్ధికి వారు తోడయ్యారు.

చదువుకు తోడుగా నిలిచిన ఈ గొప్ప మనసును చూసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధబోయిన లక్ష్మినర్సు , సర్పంచ్ తాటి వసంత-రమణయ్య గారు శృతిక్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

సహాయం చేయాలనే తపన ఉంటే, ఏ దేశంలో ఉన్నా మన మూలాలను, మన బడిని మర్చిపోకూడదని చిరాగ్ ఫౌండేషన్ మరోసారి నిరూపించింది.

## రేషన్ షాపుల ద్వారా ఉచితంగా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి........!

- డి సీత లక్ష్మి ఐద్వా పట్టణ కార్యదర్శి......
- ధరల పెరుగుదలపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పెన్ సత్తా, జూన్ 15:** పేదలందరికీ ఉచితంగా 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డిసీతలక్ష్మి డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలపై భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ పశ్చిమాస్యాలో నెలకొన్న విద్య పరిస్థితులను సాకుగా చూపించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అమాంతం పెంచేశారని అన్నారు. ఆ ప్రభావంతో అన్ని రకాల నిత్యవసర వస్తువులపై పడి ధరలు ఆకాశానికి అంటుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరగటం లేదని అన్నారు. వేతనాలు పెరగక నిత్యాసరా వస్తువులు తో సహా కూరగాయల ధరలు సైతం మండిపోవడం తో పేదవాడి పూట గడవటం కష్టంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఉద్ధరిస్తున్నామని ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పే మోదీ సర్కార్ తన 12 ఏళ్ల పదవీకాలంలో ప్రతి వస్తువుపై 1200 సార్లు ధరలు పెంచారని ఆరోపించారు. రాష్ట్ర పాలకులు సైతం కేంద్ర బాటలను ఉపయోగిస్తూ పేదోల ఆర్థిక పరిస్థితులను గాలికి వదిలేసి సంక్షేమం పేపర్లకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పేదలకు 12 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజ్ సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ఎం సుబ్బలక్ష్మి ఉస్తేల జ్యోతి పూర్ణ సీత తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి పెండింగ్ బిల్లలను విడుదల చేయాలి....

- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూర్తి బిల్లు ఇవ్వాలి ... మేకల లత...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, జూన్ 15:**భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరు మీద ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలు తమ సొంత ఇంటి కలలు నెరవేర్చుకునేందుకు అప్పులు చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపడితే ప్రభుత్వం సరైన సమయంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం వల్ల వడ్డీల భారంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ఇస్తామన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ఖర్చు బిల్లులను పూర్తిగా సకాలంలో అందిస్తే పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూర్తి బిల్లుని అకాలంలో విడుదల చేసి ఆదుకోవాలని లేనిపక్షంలో మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తప్పవని హెచ్చరించారు.

## మెగా డీఎస్సీ పై. జగన్ చేసిన మెగా మోసం బట్టబయలు..




పెన్ సత్తా మెగా డీఎస్సీ పై ఫేక్ ఆరోపణలే కాదు, ఫేక్ ఆధారాలు కూడా చూపిస్తూ సైకో జగన్ రెడ్డి అడ్డంగా దొరికిపోయాడు. సొంత బాబాయిపై గొడ్డలి వేటు వేసి గుండెపోటు అంటూ నమ్మించాలని చూసినట్టే ఉంది గొడ్డలి పార్టీ తెలివితేటలు. డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారు అంటూ జగన్ రెడ్డి ఒక ఆడియో కాల్ నీ చూపిస్తూ ట్వీట్ చేశాడు. ఆ ఆడియో కాల్ లో జగన్ చూపించిన ఫోన్ నెంబర్ కొడితే తాడేపల్లి ప్యాలెస్ తాబేదారు నందిగం సురేష్ అనుచరుడు బొంత రోశయ్య బయటపడ్డాడు. ఈ ఫేక్ కాల్ కూడా అటు ఇటు గొడ్డలి పార్టీ కార్యకర్తలను పెట్టి ప్యాలెస్ లోనే రికార్డ్ చేశారని స్పష్టం అయిపోయింది. ఫేక్ చేయడం, ఫేక్ చేసిన ప్రతిసారి అడ్డంగా బుక్ అయిపోవడం గొడ్డలి పార్టీకి అలవాటుగా మారింది. ఇలా ఫేక్ చేసి లక్షలాదిమంది యువత జీవితాలతో ఆడుకున్న జగన్ పై ఇప్పుడు సిబిఐ కేసు పెట్టి. ఈ కుట్ర వెనుక జగన్ చేసిన దారుణాలు బయట పెట్టాలి టిడీపీ నాయకులు అంటున్నారు.

## క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఎనిమిది


మంది అసిస్టెంట్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.



పెన్ సత్తా రాష్ట్రంలోని వివిధ ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాల క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లాలోని సుప్రసిద్ధ పర్యాటక కేంద్రం గండికోటను, చారిత్రక, పురాతన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి ఆలయాన్ని అసిస్టెంట్ కలెక్టర్ల బృందం సందర్శించారు. అనంతరం రాష్ట్రానికే స్ఫూర్తిగా జిల్లా కలెక్టర్ గారి వినూత్న ఆవిష్కరణతో అమలులోకి వచ్చిన స్మార్ట్ కిచెన్ వ్యవస్థను ప్రత్యక్షంగా పరిశీలించారు. అందులో భాగంగా ఎర్రగుంట్ల స్మార్ట్ కిచెన్ భవనాన్ని సందర్శించి అక్కడి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దంపతులు వారితో కలిసి మధ్యాహ్న విందులో పాల్గొని చక్కటి ఆతిథ్యం అందించారు. జిల్లా కలెక్టర్ దంపతులు అందించిన ఆత్మీయ ఆతిథ్యానికి అసిస్టెంట్ కలెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు.

## 19 మంది ఆర్ఎస్ఐలు.

కన్వర్షన్ కింద ఎస్ఐలుగా పదోన్నతి .కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఐలు.



పెన్ సత్తా ఆర్మ్డు రిజర్వుడ్ లో ఆర్ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల సివిల్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన 19 మంది శుక్రవారం కర్నూలు డీఐజీ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పదోన్నతి అనంతరం మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా పోలీసులు కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలుగా పదోన్నతి (2009, 2012, 2015, 2018 బ్యాచ్ ల) పొందిన 19 మంది అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం





పెన్ సత్తా వాసవి కళ్యాణ మండపం (అమ్మవారి శాల )పామిడి నందు ఈనెల (14-06-2026). 14వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచిత ముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూ రుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలి యజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పా స్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరా న్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

# స్టార్టప్‌లకు.. పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి
అని వివరించారు. ఈ సమావేశానికి ఆరిజన్ వెంచర్స్ ఆటోమోనిక్స్, ఏలెవ్ 8 వెంచర్స్, ఆప్టిమమ్ సొల్యూషన్స్, క్వోనా క్యాపిటల్, జంగిల్ వెంచర్స్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

కృత్రిమ మేధ, స్కిల్లింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింతగా విస్తరించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సింగపూర్‌లో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'రాష్ట్రాన్ని అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దాలి. ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగానికి సహకరించాలి. రియల్‌టైమ్ గవర్నెన్స్‌ను మరింత బలోపేతం చేయాలన్నది మా ఆలోచన. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ సాంకేతికతలో యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనికి గూగుల్ నుంచి సహకారం కావాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న సంజీవని ప్రాజెక్టులో గూగుల్ భాగస్వామి కావాలి' అని కోరారు.

### సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయండి

రాష్ట్రంలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని.. దీనికి భూమి కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చంద్రబాబు వెల్లడించారు. ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రోస్‌బాక్‌తో ఆయన సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'సంస్థతో సంపూర్ణ భాగస్వామ్యం కోరుకుంటున్నాం. విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యం ఉండాలి. 2028 నాటికి లక్ష్యాలు చేరుకునేలా కార్యాచరణ కోసం టైమ్‌లైన్ ఉండాలి. ఏపీలో పట్టణాల సుస్థిర అభివృద్ధికి సహకరించాలి. మురికివాడల్లో మౌలిక వసతుల కల్పనకు పార్టిసిపేటరీ స్లమ్ అప్‌గ్రేడింగ్ ప్రోగ్రాంకు సహకరించాలి. ఏపీలో మధ్యస్థాయి నగరాల్లో అర్బన్ రాస్తా ఫ్రేమ్‌వర్క్‌ను సంయుక్తంగా అమలు చేయాలి. వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత నగరాల రక్షణకు ఉద్దేశించిన రైజప్ కార్యక్రమాన్ని ఏపీలో అమలు చేయాలి' అని సీఎం ప్రతిపాదించారు. దీనికి ఆ సంస్థ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

# మద్యం కుంభకోణం దర్యాప్తు అంతిమ లబ్ధిదారు వరకూ చేరుతుంది

-మొదటిపేజీ తరువాయి
బురదచల్లాలనే కుట్రతో ఆ పార్టీ నేతలు జోగి రమేష్, ఆయన సోదరుడు రాము ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ కేంద్రం ఏర్పాటు చేయించినట్లు తేలిందని పేర్కొన్నారు.ప్రధానాంశాలివి..

### రూ.18,860 కోట్ల ఆదాయం కోల్పోయాం

మద్యపాన నిషేధం అమలు చేస్తామనే హామీతో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. చివరకు అస్తవ్యస్త విధానాన్ని తెచ్చి, మద్యం ధరలు 75% పెంచేశారు. ఫలితంగా సుంకం చెల్లించని మద్యం రాష్ట్రంలోకి భారీగా వచ్చేసింది. వారి ఐదేళ్ల పాలనలో రూ.18,860 కోట్ల మేర ఆదాయం కోల్పోయాం. సొంత పార్టీ నేతలకు ప్రభుత్వ దుకాణాలు అప్పగించి, వాటిలో నాటి ప్రభుత్వ పెద్దల సొంత బ్రాండ్లు మాత్రమే అమ్మేలా చేశారు. లీలా, అదాన్ వంటి కొత్త కంపెనీల బ్రాండ్లకు చెందినవే రూ.20,356 కోట్ల విక్రయాలు జరిగాయి. రాష్ట్రంలోని 20 డిస్టలరీల్లో 60% ఉత్పత్తి సామర్థ్యాన్ని తమ పరం చేసుకున్నారు. డిజిటల్ చెల్లింపులకు అంగీకరించలేదు. రూ.99,411 కోట్ల విక్రయాలు నగదు రూపంలోనే చేశారు. కల్తీ మద్యం తాగి అనేక మంది కిడ్నీలు పాడయ్యాయి. 40 వేల మంది మహిళలు వితంతువులు అయ్యారు. ఈ ఉసురు అంతా గత ప్రభుత్వానిదే.

**పారదర్శక విధానాలతో 10% వృద్ధి**

కూటమి ప్రభుత్వ ఏర్పాటైన వెంటనే పారదర్శకతతో కూడిన నూతన మద్యం విధానం తీసుకొచ్చాం. దరఖాస్తు రుసుముల రూపంలో రూ.19 వేల కోట్లు ఆదాయం వచ్చింది. మద్యం నాణ్యత పరీక్షల కోసం 4 ప్రాంతాల్లో ల్యాబ్‌లు పెట్టి 13 రకాల పరీక్షలు చేయిస్తున్నాం. పర్యాటకానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలోనే బీచ్‌షాక్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేస్తున్నాం. ఇవి మిగతా రాష్ట్రాల్లోనూ ఉన్నాయి.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**ఆలూరు, హోళగుంద,జూన్ 14,** పెన్ సత్తా - ఆలూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఆదివారం నాటి అపురూప కలయికతో పండుగ వాతావరణాన్ని తలపించింది. 1970 - 1995 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం (గెట్ టు గెదర్) ఎంతో ఆనందోత్సాహాల మధ్య, దిగ్విజయంగా జరిగింది. దశాబ్దాల కాలం తర్వాత సహచర విద్యార్థులంతా ఒకే చోట చేరడంతో మైదానంలో పాత జ్ఞాపకాలు పలకరించాయి. ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి పూర్వ విద్యార్థులం దరూ కలిసికట్టుగా శ్రమించి, ఏర్పాట్లను ముమ్మరంగా పూర్తి చేశారు.

**ముఖ్య అతిథిగా 'చిన్నహ్యాట శేషగిరి'.. ఘన సన్మానం**

ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థి, ప్రముఖ ప్రజా నాయకుడు, తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి, ప్రముఖ వ్యాపారవేత్త చిన్నహ్యాట శేషగిరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి మిత్రులందరూ కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా శాలువాలు, పూలమాలలతో ముంచెత్తి, జ్ఞాపికను (మెమొంటో) అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం శేషగిరి మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ల తర్వాత మనమంతా ఒకే వేదికపై ఇలా కలవడం మాటల్లో చెప్పలేనంత సంతోషాన్ని ఇస్తోందన్నారు. పాత మిత్రులను చూస్తుంటే మళ్లీ పాఠశాల రోజుల్లోకి వెళ్లినట్లు ఉందనీ,ఈ ఆత్మీయ సమ్మేళనం మన బంధాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 1970-1995 బ్యాచ్‌కు చెందిన వందలాది మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాతిన విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ప్రజలకు తప్పిన ప్రమాదం





**డోన్** పెన్ సత్తా **జూన్ 14** డోన్ పట్టణంలోని తారకరామ నగర్‌లో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో కాలువలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు శనివారం రాత్రి కురిసిన వర్షాలతో కాలువల్లో నీటి ప్రవాహం పెరగడంతో కాల్వ పక్కనున్న కరెంటు స్తంభాలు కిందికి ఒరిగి పడ్డాయి ప్రధాన రహదారిపై జరిగిన ఈ ఘటన సమయంలో అక్కడ ప్రజలు ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా శ్రీనివాస్ నగర్ చర్చి సమీపాన జర్నలిస్టు శ్రీనివాసులు వీధి సమీపాన ఉన్న కాలనీలో చెట్లు విపరీతంగా పెరిగి కరెంటు తీగలు దాటిపోవడంతో కాలనీవాసులు వర్షాలు పడినప్పుడు, విపరీతంగా గాలి లేచినప్పుడు పిల్లలు పెద్దలు, భయభ్రాంతులను అవుతున్నారు విద్యుత్తు అధికారులు తక్షణమే చెట్లను కొట్టి సరిచేయాలని ప్రజల కోరుకుంటున్నారు విద్యుత్ స్తంభాల పట్ల ఇంత నిర్లక్ష్యంగా ఉండటం ఏమిటని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, కాలువల అంచుల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకుండా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడమే ఈ పరిస్థితికి కారణమని ఆరోపిస్తున్నారు. కూలిపోయిన స్తంభాలు,కాలువ సరైన నిర్మాణం లేకపోవడం కారణంగా పరిసర ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ఉన్న ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily
మంగళవారం 16 జూన్ 2026

## సంపాదకీయం


భారతదేశంలో మే నెలలో చిల్లర ద్రవ్యోల్బణం 3.93 శాతానికి చేరుకుంది. ప్రస్తుత వినియోగదారు ధర సూచిక శ్రేణిలో ఇది గరిష్ఠ స్థాయి; పాత శ్రేణితో పోల్చినా, ఇది సుమారు పదిహేను నెలల ఉచ్ఛస్థాయి. ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 4.20 శాతంగా ఉండగా, మేలో అది 4.78 శాతానికి వేగంగా పెరిగింది. రవాణా రంగంలో ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో స్వల్పంగా తగ్గినప్పటికీ, మేలో 1.75 శాతానికి పుంజుకుంది; అందులోని సరుకు రవాణా సేవల విభాగం 7.63 శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఇది ఆందోళనకరమైన సంకేతం. మే మధ్యభాగం నుండి నాలుగు దశలుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడంవల్ల ఈ పెరుగుదల సంభవించింది. అంతటితో ఆగకుండా, వాణిజ్య ఎల్పీజీ ధర 19 కిలోల సిలిండర్‌కు సుమారు రూ.1,300 పెరిగింది. ఫిబ్రవరి నుంచి చూస్తే ఇది 75 శాతానికి పైగా పెరుగుదల. ఈ భారం హోటళ్ళు, రెస్టారెంట్లు, వసతి సేవలరంగంలో స్పష్టంగా ప్రతిఫలించింది. ఆ విభాగంలో ద్రవ్యోల్బణం 5.75 శాతానికి చేరింది. వ్యక్తిగత సంరక్షణ మరియు ఇతర వస్తుసేవల విభాగంలో ద్రవ్యోల్బణం 18.46 శాతమనే అసాధారణ స్థాయికి పెరిగింది. బంగారం, వెండివంటి విలువైన లోహాల ధరలు ఆకాశాన్నంటడం ఇందుకు ప్రధాన కారణం. గృహ ఎల్పీజీ ధర ఈనెల ప్రారంభంలో మళ్లీ రూ.29 పెంచారు. ఈ సర్దుబాటు జూన్ వినియోగదారు ఆహార ధరల సూచికలో పూర్తిగా కనిపిస్తుంది. హోల్‌సేల్ ధర సూచిక సంఖ్యలు మరియు దేశపు తొలి ఉత్పత్తిదారు ధర సూచిక సమీప భవిష్యత్తులో వెలువడనున్నాయి. ఉత్పత్తిదారులు, సగటు వ్యాపారులు ఈ ధరల భారాన్ని ఎంతమేరకు గ్రాహకుడిపైకి నెట్టారో, ఇంకా ఎంతమేరకు తాము మోస్తున్నారో అవి వెల్లడిస్తాయి. ఈ నేపథ్యంలో, ద్రవ్యోల్బణం ఇంకా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నిర్దేశించిన 4 శాతం లక్ష్యానికి తక్కువగానే ఉన్నప్పటికీ (2-6 శాతం సహన పరిధిలో), ఆర్బీఐ తన సాంప్రదాయ అనుకూల వైఖరిని విడువలేదు. ముందుముందు ధరల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్న అప్రమత్తత అందుకు కారణం.

ద్రవ్యోల్బణం తీరుతెన్నులను కేవలం దేశీయ కోణం నుండి మాత్రమే చూస్తే పరిస్థితి అర్థం కాదు. అంతర్జాతీయ శక్తి రాజకీయాలను సమాంతరంగా అర్థం చేసుకోవాలి. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక చర్యలతో ఇరాన్‌కు ఘర్షణ తీవ్రమైనప్పటి నుండి భారత రూపాయి ఆసియాలో అత్యంత తక్కువ పనితీరు చూపిన కరెన్సీగా నిలిచింది. మే నెలలో 97 రూపాయలకు చేరుకున్న డాలర్ మారకపు విలువ ఇప్పుడు 95-96 స్థాయికి దిగివచ్చింది. ఇందుకు ఆర్బీఐ విదేశీ మారక మార్కెట్లో డాలర్లను విక్రయించడం ద్వారా జోక్యం చేసుకోవడం తోడైంది. అయినప్పటికీ, హర్మూజ్ జలసంధి గుండా నిరంతరాయంగా సాగుతున్న చమురు రవాణా భారత్‌కు తాత్కాలిక ఊరటనిచ్చింది. ఇరాన్ ఈ జలమార్గంపై సుంకాలు లేదా ఆంక్షలు విధిస్తుందని జారీ అయిన హెచ్చరికలు ఇంకా పూర్తిగా చెదరిపోలేదు. అలా జరిగితే, భారత్‌వంటి శక్తి దిగుమతిదారు దేశాలు తీవ్రంగా ఇబ్బంది పడతాయి. ముడి చమురు ధరలు తగ్గినా తక్షణం ప్రభావం ఉండదు. చమురు మార్కెటింగ్ కంపెనీలు మే నెల ధర పెంపుల ద్వారా నష్టాలు తొలగించుకున్న తర్వాతే తిరిగి ధరలు తగ్గిస్తాయి. ఎల్పీజీ ధరలు కూడా స్థిరంగా మిగులుతాయని మార్కెట్

### ముందుంది ముసళ్ల పండుగ!

సంకేతాలు చెబుతున్నాయి. ఈ మొత్తం సందర్భంలో ఒక్క సానుకూలాంశమేమిటంటే.. ఆహారం మరియు ఇంధనాన్ని మినహాయించిన మూలాంశ ద్రవ్యోల్బణం (కోర్ ఇన్‌ఫ్లేషన్) 3.8-3.9 శాతం వద్ద పరిమితంగా ఉంది. గత కొన్ని నెలలతో పోలిస్తే ఇది దాదాపు మారలేదు. ఇది తయారీ రంగంలో ధరల ఒత్తిడి ఇంకా అదుపులో ఉందని సూచిస్తుంది. అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ మధ్య దౌత్యకుశలత కొంత ముందడుగు వేయడం మరియు జలసంధి మూత పడకపోవడం చమురు ధరలకు కొంత స్థిరత్వాన్నిచ్చాయి. అయినప్పటికీ, భూరాజకీయ అనిశ్చితి తొలగిపోలేదు. ఈ పరిస్థితి వెంటనే మారవచ్చు, మరో అనుకోని పరిణామం చోటు చేసుకోవచ్చు. అంతర్గతంగా, బంగారం, వెండి ధరల పెరుగుదల, ఎల్పీజీ మరియు ఇంధన ధరల ప్రభావం ఆహారేతర సేవారంగంలో చొచ్చుకుపోవడం.. ఈ రెండు కారకాలు ద్రవ్యోల్బణ తీరును సంక్లిష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంత గృహస్థులు రెస్టారెంట్ భోజన ఖర్చు, ప్రయాణ ఖర్చు, వ్యక్తిగత సంరక్షణ ఖర్చులు మూడూ ఒకేసారి పెరగడంతో సరాసరి ఖర్చు భారం మరింత పెరుగుతోంది.

ఆర్బీఐ తన సాంప్రదాయ అనుకూల వైఖరిని నిలబెట్టుకోవడం, వడ్డీ రేట్లను తగ్గించే దిశలో ఇప్పుడే అడుగు వేయకపోవడం.. ఈ నిర్ణయం ముందుచూపుతో తీసుకున్నదే. ద్రవ్యోల్బణం ఇప్పటికి 4 శాతం లక్ష్యాన్ని మించకపోయినా, ముందు నెలలలో పెరగవచ్చునన్న ఆందోళన కారణంగా ఉదారీకరణ ఆలోచన వాయిదా పడింది. చమురు ధరలు, ఎల్పీజీ ధరలు, రవాణా ఖర్చులు.. ఈ మూడూ ద్రవ్యోల్బణంపై గ్రేటర్ ట్రాన్స్‌మిషన్ ఎఫెక్ట్ చూపుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సందర్భమిది. పన్ను సర్దుబాటు ద్వారా ఇంధన ధరల ఒత్తిడిని అదుపు చేయగలిగే అవకాశం ఉన్నప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణ కోసం విత్త లోటు పరిమితులు దానిని కష్టతరం చేస్తున్నాయి. కేంద్రానికి ఒక్క ఓదార్పు ఏమిటంటే.. మూలాంశ ద్రవ్యోల్బణం నిలకడగా ఉండడం. ఇది తయారీ మరియు సేవారంగాలలో వేతన-ధర చక్రం ఇంకా ప్రారంభం కాలేదని చెప్పే సంకేతం. అయినప్పటికీ, శాంతి చర్చలు ఫలించినా, హర్మూజ్‌పై ఉద్రిక్తత తగ్గినా, ద్రవ్యోల్బణం వేగంగా తగ్గే అవకాశం నేరుగా లేదు. చమురు మార్కెటింగ్ సంస్థలు ధరలు తగ్గించడానికి తొందరపడవు. ఎల్పీజీ ధరలు అంత సులభంగా వెనక్కి రావు. ఇరాన్ జలసంధి ద్వారా రవాణాపై ఆంక్షలు లేదా సుంకాలు విధించే అవకాశం పూర్తిగా తోసిపుచ్చలేము. కాబట్టి, ఈ పరిస్థితిలో ప్రభుత్వం, ఆర్బీఐ రెండూ 'వేచి చూడు' వైఖరిలోనే ఉండాల్సి వస్తోంది. సంపూర్ణ శాంతి వెలిసినా ధరలపై వెంటనే అనుకూల ప్రభావం కనిపించకపోవచ్చు. ఇదిప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ ముందున్న కఠిన వాస్తవం. గ్రాహకుడికి ఉపశమనం అందించాలంటే, అంతర్జాతీయ పరిస్థితిపై ఆధారపడటం కాదు, దేశీయ సరఫరా వ్యవస్థ బలోపేతం, ఇంధన రంగ సంస్కరణలు, ప్రత్యేకంగా వంట గ్యాస్ ధరల నిర్వహణలో దీర్ఘకాలిక విధాన స్పష్టత అవసరం!



## అదే.. బలహీనత

ఒక చిన్న ప్రశ్న అడగనా?

మీరు ఎప్పుడైనా ఒక అవకాశం ముందు నిలబడి -"నాకు చేతకాదు" అని వెనక్కి తిరిగారా? పరీక్షకు కూర్చోకముందే ఫెయిలైపోయినట్లు భావించారా? వ్యాపారం పెట్టాలనుకుని, మొదలుపెట్టకముందే మానేశారా? అయితే ఆలిస్ వాకర్ మీ గురించే మాట్లాడారు. "ప్రజలు తమ శక్తిని కోల్పోవడానికి అత్యంత సాధారణ మార్గం.. తమకు అసలు శక్తి లేదని భావించడమే." ఈ ఒక్క వాక్యంలో ఎంత నిజం దాగుందో ఆలోచిస్తే ఒళ్ళు జలదరిస్తుంది.

ఆలిస్ వాకర్ అమెరికాలో వర్ణవివక్ష రాజ్యమేలుతున్న కాలంలో నల్లజాతి స్త్రీగా జీవించారు. ప్రతి అడుగూ పోరాటమే అయినా ఆగలేదు. 1982లో రాసిన 'ది కలర్ పర్పుల్' నవలకు పులిట్జర్ బహుమతి వచ్చింది. పౌర హక్కులు, మహిళా సాధికారత కోసం జీవితాంతం నిలిచారు. అలాంటి మనిషి చెప్పిన మాటలు -పుస్తకపు జ్ఞానం కాదు. మంటల మధ్య పరీక్షించుకున్న సత్యాలు.

**శక్తి పోవడం బయటినుంచి కాదు..**
**లోపలి నుంచే మొదలవుతుంది**

మనం తరచుగా అనుకుంటాం -"పరిస్థితులు నన్ను ఆపాయి." "అవకాశం ఇవ్వలేదు." "సంపద లేదు, పలుకుబడి లేదు." ఇవన్నీ నిజమే కావచ్చు. కానీ వాకర్ చెప్పింది వేరే విషయం. పదేపదే ఎదురయ్యే వైఫల్యాలు, "నువ్వు చేయలేవు" అని చుట్టూ ఉన్నవాళ్ళు అనే మాటలు, అందరూ విజయం సాధిస్తుంటే తాను మాత్రం వెనకపడుతున్నానే అనే భావన.. ఇవన్నీ కలిసి మన మనసులో ఒక తప్పుడు నమ్మకాన్ని నాటుతాయి. అదే -"నాకు చేతకాదు."

ఈ పదాలే.. మనిషిని లోపలనుంచి ఖాళీ చేసే అతి పెద్ద దోపిడీ. బాహ్యశక్తులు మన అవకాశాలను లాక్కోవడానికి ముందే, మనం స్వయంగా మన శక్తిని వదులుకుంటున్నాం. శత్రువు బయట లేడు.. మనలో మనసులో ఉన్నాడు.

నమ్మకం మారితే ప్రపంచం మారుతుంది

మన నమ్మకాలు ప్రవర్తనను శాసిస్తాయి. ప్రవర్తన మన ఫలితాలను నిర్ణయిస్తుంది. సామర్థ్యంపై అనుమానం ఉన్నవాళ్ళు అవకాశాలవైపు అడుగేసే సాహసం చేయరు. నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడతారు. అడ్డంకులను ప్రశ్నించకుండా అంగీకరిస్తారు. దీనికి భిన్నంగా -"నాకు చేతవుతుంది" అని నమ్మేవాళ్ళు కష్టాల్లోనూ ప్రయత్నం ఆపరు. పడినా లేస్తారు. తప్పు నుంచి నేర్చుకుంటారు. ఆత్మవిశ్వాసం విజయానికి గ్యారెంటీ కాకపోవచ్చు. కానీ ప్రయత్నం మాత్రం ఆపదు. అదే తేడా.


చరిత్ర చెప్పే నిజం

గాంధీ దగ్గర సైన్యం లేదు. అధికారం లేదు. కానీ "సత్యమే శక్తి" అనే నమ్మకముంది. అది బ్రిటీష్ సామ్రాజ్యాన్ని వణికించింది. నెల్సన్ మండేలా 27 సంవత్సరాలు జైలులో ఉన్నారు. అయినా మనసులో నుంచి శక్తి పోలేదు. ఎందుకంటే దాన్ని వదులుకోవడానికి ఆయన ఒప్పుకోలేదు. చరిత్రలో సమాజాలను మార్చిన వాళ్ళంతా అధికారిక పదవులతో కాదు, ఆత్మవిశ్వాసంతో మొదలుపెట్టారు. అదే వారి మొదటి ఆయుధం.

నేటి తరానికి ఇది ఎందుకు అవసరం?

సోషల్ మీడియాలో అందరూ విజయవంతంగా కనిపిస్తారు. నిరంతర పోలికల మధ్య "నేనేమీ కాను" అనే భావన సులువుగా చొరబడిపోతుంది. అల్గారిథమ్‌లు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వాలు "అంతా వారి చేతుల్లోనే ఉంది, నేనేం చేయగలను?" అనే నిస్సహాయత పెరుగుతోంది. సరిగ్గా ఈ సమయంలోనే వాకర్ మాటలు కళ్ళు తెరిపిస్తాయి. బాహ్య పరిస్థితులు ప్రభావం చూపుతాయి, నిజమే. కానీ వ్యక్తిగత నిర్ణయాలకు శక్తి ఉంది. మార్పు ఎప్పుడూ "నాకు చేతవుతుంది" అనే నమ్మకం నుంచే మొదలవుతుంది. మన ముందున్న అడ్డంకులు నిజమైనవే. కానీ వాటన్నిటికంటే పెద్ద అడ్డంకి -"నేనేమీ చేయలేను" అనే ఆలోచన. ఆ ఆలోచన లేకపోతే పేదరికంలోంచి లేచినవాళ్ళు ఉన్నారు. వివక్షను ఎదిరించినవాళ్ళు ఉన్నారు. వారి రహస్యం ఒక్కటే.. తమ శక్తి తమలోనే ఉందని ముందే గుర్తించడం. సాధికారత లోపలి నుంచే మొదలవ్వాలి. ఆ తలుపు తాళం చెవి ఎవరి దగ్గరో లేదు -మీ దగ్గరే ఉంది!

# ఇదీ.. హిమవన్నగ విజయం!





హిమాలయాల గుండెల్లో 13.14 కిలోమీటర్ల పొడవున చెక్కిన జోజిలా సొరంగం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రాంతంలో నిర్మించిన అతిపొడవైన సొరంగంగా చరిత్రకెక్కింది. దశాబ్దాలుగా శీతాకాలంలో కశ్మీర్ లోయకు దూరమైన లడాఖ్ ప్రజలకు ఇది బారమాస జీవనాడిగా మారనుంది. 6,800 కోట్ల రూపాయల వ్యయంతో, వేలాది కార్మికుల త్యాగంతో సాధించిన ఈ విజయం భారతదేశ ఇంజనీరింగ్ శక్తికి, వ్యూహాత్మక దృఢత్వానికి చిరస్మరణీయ నిదర్శనం!

జూన్ 9, 2026నాటి తెల్లవారుజామున హిమాలయాల గుండెల్లో అద్భుత ఘట్టం చోటుచేసుకుంది. సముద్రమట్టానికి 11,578 అడుగుల ఎత్తున, మైనస్ 30 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయే జోజిలా గడ్డిలో 13.14 కిలోమీటర్ల పొడవైన సొరంగం తన చివరి పేలుడును సాక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచంలోనే ఎత్తైన ప్రాంతంలో నిర్మించిన అతిపొడవైన సొరంగంగా చరిత్రలో స్థానం సంపాదించిన జోజిలా టన్నెల్ కశ్మీర్ లోయను లడాఖ్‌తో అనుసంధానించడంలో శతాబ్దపు కలను నిజం చేయనుంది. కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భాన్ని "భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో చారిత్రాత్మక దినం" అని అభివర్ణించారు. నిజంగానే ఇది కేవలం ఒక సొరంగం పూర్తికావడం మాత్రమే కాదు.. ఒక దేశం తన సరిహద్దులకు వెన్నుదన్నుగా నిలిచే సంకల్పానికి చెక్కిన మహత్తర శిల్పం. రూ.6,800 కోట్లతో సెంట్రల్ కశ్మీర్ గండర్బాల్ జిల్లాలోని బాల్తాల్ నుండి లడాఖ్‌లోని మీనామార్గ్ వరకు విస్తరించిన సొరంగం.. హిమాలయాలను అడ్డుకున్న సంకెలను తెంచుతున్నట్టే. భారతదేశపు ఇంజనీరింగ్ శక్తి, శ్రామికుల పట్టుదల, జాతీయ సమగ్రతపై అచంచలమైన నిబద్ధత.. ఈ మూడింటి సమ్మేళనమే జోజిలా సొరంగం! గడ్డకట్టిన శిలలను తొలచి, హిమపాతాలను తట్టుకొని, మైనస్ ఉష్ణోగ్రతల్లో రేయింబవళ్ళు శ్రమించిన వేలాది కార్మికుల ఆత్మవిశ్వాసమే సొరంగానికి పునాది. ఏ పాఠ్యపుస్తకమైనా ఈ సాహసాన్ని స్వర్ణాక్షరాలతో లిఖించాల్సిందే!

జోజిలా సొరంగ నిర్మాణం సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా భారత ఇంజనీరింగ్ చరిత్రలోని అత్యంత సంక్లిష్టమైన ప్రాజెక్టులలో ఒకటి. పశ్చిమ హిమాలయ శ్రేణి యొక్క భూగర్భ శిలా నిర్మాణం అత్యంత అస్థిరంగా ఉంటుంది. 13 కిలోమీటర్ల పొడవులో శిలా వర్గీకరణ ఏకంగా 67సార్లు మారిందని ఇంజనీర్లు నిర్ధారించారు. మంచు హిమపాతాలు, శిలాపాతాలు, హిమవర్షాలు.. ఇవి కేవలం సవాళ్ళు మాత్రమే కాదు, నిరంతరం ప్రాణాంతక ముప్పులు. ఐదు భారీ హిమపాతాలలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు, 172మంది చిక్కుకుపోయి రక్షించబడ్డారు. కశ్మీర్ వైపు మైనస్ 20, డ్రాస్‌వైపు మైనస్ 30 డిగ్రీల సెల్సియస్ చలిమంచులో ఏడాదిలో 100 రోజులపైగా తీవ్ర వాతావరణ పరిస్థితులు నెలకొంటాయి. ఈ పరిస్థితుల్లో యంత్రాలు పని చేయడం సాధ్యం కాదు. మానవ సంకల్పం మాత్రమే ఆ శూన్యాన్ని పూరిస్తుంది. సొరంగం లోపల నీటి చొరబాటు, వాయు నిర్వహణ సమస్యలు, మరియు భూగర్భ ఒత్తిడులు.. ప్రతి అడుగూ ఒక పరీక్ష. సొరంగం బయటకు వచ్చే 31 కిలోమీటర్ల మార్గాన్ని కూడా సురక్షితం చేయడానికి మూడు వంతెనలు, రెండు అదనపు సొరంగాలు నిర్మించారు. మంచు తుఫానుల నుంచి రక్షణకు 6 కిలోమీటర్ల పొడవున క్యాచ్ డ్యామ్‌లు, రక్షణ గోడలు, డిఫ్లెక్టర్ డ్యామ్‌లు నిర్మించారు. సొరంగంలో స్వయంచాలక విద్యుద్దీపాలు, అత్యవసర ఫోన్ వ్యవస్థలు, సందేశ సంకేత వ్యవస్థలు, రేడియో సౌలభ్యాలు... ప్రయాణికుల భద్రత నిమిత్తం ఏర్పాటయ్యాయి. ఇంత అపారమైన ఇంజనీరింగ్ జ్ఞానాన్ని, శ్రమను, సమయాన్ని వెచ్చించి సాధించిన నిర్మాణం.. కేవలం రోడ్డు మార్గం కాదు, భారతదేశపు సాంకేతిక పరిపక్వతకు ప్రతీక. సొరంగం ద్వారా వాహనాలు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించవచ్చు. జోజిలా పాస్‌పై నిత్యం 30-40 కిలోమీటర్లకే పరిమితమైన పరిస్థితితో పోలిస్తే ఇది విప్లవాత్మక మార్పు. ప్రపంచ ఇంజనీరింగ్ సమాజం ఈ నిర్మాణాన్ని "హిమాలయ ఇంజనీరింగ్ అద్భుతం" అని పిలవడం న్యాయసమ్మతం.

జోజిలా సొరంగం ముగింపు కేవలం నిర్మాణ విజయం మాత్రమే కాదు; ఇది వ్యూహాత్మక, మానవీయ, ఆర్థిక పునరుజ్జీవనానికి సూచిక. భారతదేశం 1947 తర్వాత చైనా మరియు పాకిస్తాన్‌లతో పలుమార్లు సైనిక ఘర్షణలను ఎదుర్కొంది. ముఖ్యంగా 1962 మరియు 1999లలో. ప్రతిసారీ, అనుసంధాన లేమి మరియు సైనిక సంభారాల రవాణాలో జాప్యం సమస్యలు తీవ్రంగా వేధించాయి. నియంత్రణ రేఖ మరియు వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి నిరంతర సామర్థ్యం నిలబెట్టుకోవడానికి నిరాటంక రవాణా అవసరమైంది. జోజిలా సొరంగం ఇప్పుడు లడాఖ్‌లో మోహరించిన భారత సేనలకు బారమాస రవాణా సదుపాయాన్ని అందిస్తుంది. లాజిస్టిక్స్ విశ్వసనీయత మరియు వ్యూహాత్మక ప్రాప్యత గణనీయంగా మెరుగుపడతాయి. అందుకే మంత్రి గడ్కరీ ఈ సొరంగాన్ని "భద్రతా దృక్కోణం మరియు జాతీయ సమగ్రత దృక్కోణంలో గేమ్ చేంజర్" అని అభివర్ణించారు.

స్థానిక జీవితాలమీద ఈ సొరంగం ప్రభావం అంతకంటే లోతైనది. కార్గిల్-డ్రాస్ ప్రాంత ప్రజలు ప్రతి శీతాకాలంలో 4నుండి 6 నెలలు కశ్మీర్ లోయనుండి వేరుపడి జీవించేవారు. హిమపాతాలు, కొండచరియలు కారణంగా జోజిలా పాస్ మూసివేయబడేది. ఆ రోజుల్లో వైద్య అత్యవసర పరిస్థితులు తీర్చడం కష్టమైపోయేది. విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేకపోయేవారు. నిత్యావసర సరుకులు అడుగంటి ప్రజలు పొడిగూరలు, ధాన్యాలపై ఆధారపడేవారు. జోజిలామీద మరణాలు కూడా సంభవించేవి. ప్రతి చలికాలం ఒక జీవితపరీక్ష. ఇప్పుడు ఈ సొరంగం ఆ శాపాన్ని చెరిపివేస్తుంది. వస్తు సరఫరా నిరాటంకంగా సాగుతుంది. ప్రయాణికులు సురక్షితంగా చేరుకుంటారు. అమర్నాథ్ యాత్ర భక్తులకు బేస్ క్యాంప్ బాల్తాల్‌లో ఉన్నందున వాళ్లకు ఇదొక ఆశీర్వాదం. అడ్వెంచర్ టూరిజం, స్కీయింగ్ వంటి కార్యకలాపాలు డ్రాస్‌లో వర్ధిల్లడానికి వేదిక సిద్ధమైంది. ఆర్థిక ప్రగతికి మరో ద్వారం తెరుచుకుంటోంది. 2026 నాటికి సొరంగం పూర్తి పనితీరు సాధించేందుకు సుమారు రెండేళ్లు పట్టవచ్చు. నీటి చొరబాటు నివారణ, ఎలక్ట్రానిక్ వ్యవస్థల ఏర్పాటు వంటి పనులు కొనసాగుతున్నాయి. అయినా అత్యవసర పరిస్థితుల్లో, ముఖ్యంగా సైనిక అవసరాలకు సొరంగం వినియోగించవచ్చని అధికారులు తెలిపారు. జోజిలా సొరంగం భారతదేశం తన కష్టమైన సరిహద్దులను చేరుకొని, హిమాలయాల ఒడిలో జీవించే మానవులను మిగతా దేశంతో అనుసంధానించే సంకల్పానికి సజీవ సాక్ష్యం. ఇది ఒక సొరంగం మాత్రమే కాదు -ఇది లక్షల స్వప్నాల మార్గం! ■



సంపాదించే డబ్బు మీలో అప్పటికే ఉన్న లక్షణాలను మరింతగా పెంచి పోషిస్తుంది. రూ.10 వేలు ఉన్నప్పుడు బాధ్యతారహితంగా ఉన్నట్లయితే, రూ.10 లక్షలు వచ్చినప్పుడూ అదే తీరు కొనసాగే అవకాశాలే ఎక్కువ. చరిత్రలో అనేక మంది లాటరీ విజేతలు కోట్లు గెలిచినా కొద్ది సంవత్సరాల్లోనే దివాళా తీశారు. ఎందుకంటే డబ్బు వారిని మార్చలేదు. వారిలో ఉన్న అలవాట్లనే విస్తరించింది. డబ్బుకంటే వ్యక్తిత్వమే వేగంగా విస్తరిస్తుంది. కాబట్టి సంపదకు ముందే స్వభావాన్ని సంస్కరించుకోండి. సింపుల్‌గా చెప్పాలంటే అలవాట్లు అదుపులో ఉంటే.. ఆస్తులు నియంత్రణలో ఉంటాయి.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## హనీవీరుడు!




జర్మనీకి చెందిన యువకుడు ఆంద్రే ఆర్టోల్ఫ్ అసాధారణమైన సాహసాలకు పేరుగాంచిన వ్యక్తి. ఇటీవల అగ్స్‌బర్గ్ నగరంలో జరిగిన ఒక ప్రత్యేక పోటీలో ఆయన కేవలం అరవై సెకండ్లలో 1,273 గ్రాముల (దాదాపు కిలో నాలుగు వందల గ్రాముల) తేనెను మింగేసి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు! తేనె -నీళ్ళలా గుటకేయడం సాధ్యం కాదు. మెక్కడానికీ తేలిగ్గా ఉండదు. అంత గట్టి, జిగురైన ద్రవాన్ని అంత వేగంగా మింగడం మాటలు కాదు. వీడియో చూసిన నెటిజన్లు నోరు వెళ్ళబెట్టారు. ఒక్కో గరిటెడు తేనె తింటున్న వేగం చూస్తే ఎవరికైనా గొంతు నొప్పెట్టినట్టు అనిపిస్తుంది! ఈ "తేనె వీరుడి" సాహసానికి ప్రపంచమంతా అవాక్కైంది.

# ఫిఫా వరల్డ్‌కప్‌లో కొత్త ఒరవడి.. క్రికెట్ 'స్నికో మీటర్' పనికొచ్చిందిలా..!

ఆద్యంతం ఉత్కంఠగా సాగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ అభిమానులను అలరిస్తోంది. ఈసారి సాకర్ పండుగ ప్రత్యేకత ఏంటంటే.. మునుపెన్నడూ లేని విధంగా గోల్ నిర్ధరణ కోసం క్రికెట్ పరిజ్ఞానం ఉపయోగించారు. క్రికెట్‌లో చాలా సాధారణంగా కనిపించే స్నికో మీటర్ వాడకం అందరిలోనూ ఆసక్తి రేపింది. స్వీడన్, ట్యునీషియా మ్యాచ్‌లో స్నికో మీటర్ ఆధారంగా గోల్ వేసింది ఎవరు? అనేది నిర్ణయించారు. గ్రూప్ ఎఫ్‌లోని స్వీడన్ తొలి మ్యాచ్‌లో అదరగొట్టింది. ట్యునీషియాపై 5-1తో జయభేరి మోగించి ముందంజ వేసింది. అయితే.. మ్యాచ్‌లో నాలుగో గోల్ నిర్ధరణపై ఉత్కంఠ నెలకొనగా రిఫరీలు క్రికెట్ పరిజ్ఞానాన్ని ఆశ్రయించారు. క్రికెట్‌లో బ్యాట్‌కు బంతి తగిలిందా? లేదా? అనేది తెలుసుకోవడం కోసం ఉపయోగించే ఈ సాంకేతికతను గోల్ నిర్ధరణకు వాడారు. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాట్టియాస్ స్వాన్‌బెర్గ్ 18 సెకన్లలోనే గోల్ కొట్టగానే స్వీడన్ ఆటగాళ్లు సంబురాల్లో మునిగిపోయారు. అయితే.. అసిస్టెంట్ రిఫరీ మాత్రం కార్డు చూపిస్తూ గోల్ కాదని చెప్పాడు. దాంతో, స్వీడన్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేశారు. అలెగ్జాండర్ ఇజాక్ కాలు సైతం తగిలినట్టు అనిపించడంతో గోల్ కొట్టింది ఎవరు? అనేది



తేల్చడం కోసం రిఫరీలు స్నికో మీటర్ సాయం తీసుకున్నారు. స్నికోలో ఇజాక్ కాలు దాటిన తర్వాత స్పైక్ కనిపించింది. సో.. ఆ గోల్ కొట్టింది స్వాన్‌బెర్గ్ అని తేలింది.

## క్రికెట్‌లో అతడొక జెంటిల్మన్.. యువతకు స్ఫూర్తి..!

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కేన్ విలియమ్సన్ పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 16 ఏళ్ల కెరీర్లో ఎన్నో ఘనతలు సాధించిన కేన్ మామ ఆటకు తాను ఫిదా అయ్యానని సచిన్ పేర్కొన్నాడు. సోమవారం ఎక్స్ వేదికగా విలియమ్సన్ క్రికెట్ నైపుణ్యాన్ని, ప్రశాంతమైన అతడి వ్యక్తిత్వాన్ని మాస్టర్ బ్లాస్టర్ కొనియాడాడు.
న్యూజిలాండ్ క్రికెట్‌లో దిగ్గజంగా పేరొందిన మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఉన్నట్టుండి వీడ్కోలుతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. మరో రెండు మూడేళ్లు ఆడగల సత్తా ఉన్నప్పటికీ రిటైర్మెంట్ కబురు వినిపించి మరొకరికి అవకాశమిచ్చాడు. ఇంగ్లండ్ సిరీస్ మధ్యలోనే అల్విదా చెప్పేసిన విలియమ్సన్‌పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 'నేను క్రికెట్ ఆడే రోజుల నుంచి చూసిన వాళ్లలో సాంకేతికంగా ఉన్నతమైన అద్భుతమైన బ్యాటర్ విలియమ్సన్. క్రీజులో బ్యాలన్స్, టైమింగ్, అన్నింటికంటే ముఖ్యంగా అతడి ప్రశాంతత వంటివి అతడిని ప్రపంచ క్రికెట్‌లో నిలకడైన ఆటగాడిగా గుర్తింపునిచ్చాయి. అతడొక జెంటిల్మన్. యువతరానికి అతడు స్ఫూర్తి. అతడు అనూహ్యంగా వీడ్కోలు పలకడం కొంతమంది బౌలర్లకు పెద్ద ఊరట. అతడి తదుపరి ప్రయాణంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నా' అని సచిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.



టెస్టు ఛాంపియన్
ఫ్యాబ్ -4లో తన జోరు చూపించిన విలియమ్సన్.. విరాట్ కోహ్లీ, జో రూట్, స్టీవ్ స్మిత్‌లతో పోటీగా క్రేజ్ సంపాదించుకున్నాడు. 2021లో న్యూజిలాండ్‌ను ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిపాడు. అంతేనా.. 2019లో బ్లాక్ క్యాప్స్‌ను వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ చేర్చిన విలియమ్సన్.. అంపైర్ నిర్ణయంతో కప్ చేజారినా కోట్లాది మంది మనసులు గెలుచుకున్నాడు. నిరుడు నవంబర్‌లో అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన కేన్ మామ.. ఇప్పుడు తనకెంతో ఇష్టమైన టెస్టు, వన్డే ఫార్మాట్ల నుంచి కూడా వైదొలిగాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## స్పోర్ట్స్

## బడిసె వీరుడు వచ్చేస్తున్నాడు.. దోహా డైమండ్ లీగ్‌తో బరిలోకి..!



ఏడాది కాలంగా పలు పోటీలకు దూరమైన నీరజ్ చోప్రా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని ఫిటెనెస్ సాధించిన చోప్రా.. కామన్‌వెల్త్ క్రీడలకు ముందే ఈటెను విసరనున్నాడు. జూన్ 19 నుంచి మొదలయ్యే దోహా డైమండ్ లీగ్‌లో భారత స్టార్ పోటీ పడనున్నాడు. ఈ టోర్నీలో మెరిసి కామన్‌వెల్త్ క్రీడల్లో పతకం పట్టేయాలని చోప్రా భావిస్తున్నాడు. భారత అథ్లెటిక్స్‌లో కొత్త చరిత్ర లిఖించిన నీరజ్ చోప్రా త్వరలోనే పునరాగమనం చేయనున్నాడు. చివరగా నిరుడు జపాన్‌లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో పోటీపడిన చోప్రా.. దోహా డైమండ్ లీగ్‌లో ఆడనున్నాడు. స్విట్జర్‌లాండ్‌లో కోలుకుని, ఫిట్‌నెస్ మెరుగుపరచుకున్న జావెలిన్ త్రోయర్.. దేశం గర్వపడేలా చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. మొన్నటివరకూ చోప్రా రీ ఎంట్రీపై నెలకొన్న సందేహాలు పటాపంచలవ్వగా.. ప్రత్యర్థుల్లో కంగారు మొదలైంది. ఎందుకంటే నిరుడు ఇదే టోర్నీలో 90 మీటర్ల దూరం ఈటెను విసిరిన చోప్రా.. వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే కామెన్‌వెల్త్‌లో పతకం ఖాయమైనట్టే. వరసగా రెండు ఒలింపిక్స్‌లో పసిడి, రజతంతో మెరిసిన నీరజ్ చోప్రా కామన్‌వెల్త్ క్రీడలకు ఎంపికయ్యాడు. దోహా డైమండ్ లీగ్‌కు దూరమైన నీరజ్‌ను భారత అథ్లెటిక్స్ సమాఖ్య(ఏఎఫ్ఐ) ఈ మెగా ఈవెంట్‌కు తీసుకుంది. ప్రస్తుతం వెన్ను గాయం నుంచి కోలుకున్న చోప్రాపై భారీ అంచనాలే ఉన్నాయి. జూలై 23 నుంచి మొదలయ్యే కామన్‌వెల్త్ క్రీడల కోసం ఆదివారం 32 మందితో కూడిన అథ్లెటిక్స్ బృందాన్ని ప్రకటించింది ఏఎఫ్ఐ.



శ్రుతి హాసన్ ఐవరీ లెహంగా లుక్ క్లాసిక్ సొగసుకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది

# పాన్ మసాలా ప్రకటన వివాదం: సల్మాన్ లాయర్ చాలా గట్టోడే!



బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌కు చట్టపరమైన పాత వివాదం ఒకదానిలో తాత్కాలిక ఉపశమనం లభించింది. డబ్బు కోసం ఒక ప్రముఖ పాన్ మసాలా బ్రాండ్ ప్రకటనలో నటించి వినియోగదారులను తప్పుదోవ పట్టించారంటూ దాఖలైన ఫిర్యాదు ఆధారంగా నడుస్తున్న జిల్లా వినియోగదారుల ఫోరమ్ విచారణా ప్రక్రియను నిలిపివేస్తూ జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సిడిఆర్‌సి) కీలక ఆదేశాలు జారీ చేసింది. రాజస్థాన్‌లోని కోటా జిల్లా వినియోగదారుల ఫోరమ్ (డిసిడిఆర్‌సి) గతంలో సల్మాన్ ఖాన్ సహా పలువురి సంతకాలను ధృవీకరించాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన అప్పీల్‌పై జాతీయ కమిషన్ విచారించింది. ఈ కేసును పరిశీలించిన ఎన్‌సిడిఆర్‌సి అధ్యక్షులు జస్టిస్ ఎ.పి. సాహి, ఇతర సభ్యులు భరత్ కుమార్ పాండ్యాలతో కూడిన ధర్మాసనం.. ఫిర్యాదుదారుడైన ఇంద్ర మోహన్ సింగ్ అలియాస్ హనీకి నోటీసులు జారీ చేసింది. జూన్ 10న ఇచ్చిన తమ ఉత్తర్వుల్లో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు కోటా జిల్లా ఫోరమ్‌లో ఈ వివాదానికి సంబంధించిన ఎలాంటి విచారణలు ముందుకు సాగడానికి వీల్లేదని, స్టే విధిస్తున్నామని కమిషన్ స్పష్టం చేసింది. ఈ వివాదంలో జిల్లా ఫోరమ్ తన పరిధిని దాటి వ్యవహరించిందనే అప్పీలుదారుల వాదనపై లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉందని జాతీయ కమిషన్ అభిప్రాయపడింది.సల్మాన్ ఖాన్ తరఫున హాజరైన న్యాయవాదుల వాదనలు వినిపిస్తూ.. అసలు వినియోగదారుల చట్టం ప్రకారం.. ఈ ఫిర్యాదుకు విచారణార్హత ఉందా లేదా అనేది ప్రాథమికంగా తేల్చకుండానే జిల్లా ఫోరమ్ నేరుగా సంతకాల ప్రామాణికతను చెక్ చేయాలంటూ ఆదేశాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. అంతేకాకుండా ఇదే సంతకాల ధృవీకరణ ఆదేశాలపై గతంలో మే 27న రాజస్థాన్ హైకోర్టు కూడా స్టే ఇచ్చిందని వారు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సెలబ్రిటీలను వేధించడమే లక్ష్యంగా ఇటువంటి ఫిర్యాదులను చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ వేర్వేరు ఫోరమ్‌లలో దాఖలు చేస్తున్నారని అప్పీలుదారులు ఆరోపించారు.ఈ పాన్ మసాలా ప్రకటన వివాదం దేశవ్యాప్తంగా గతంలోనే పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. సల్మాన్ ఖాన్ వంటి అగ్ర శ్రేణి నటుడు ఇటువంటి హానికరమైన ఉత్పత్తుల ప్రకటనల్లో నటించి వినియోగదారులను.. ముఖ్యంగా యువతను తప్పుదోవ పట్టిస్తున్నారనేది ప్రధాన ఫిర్యాదు. ఈ తాజా స్టే ఉత్తర్వుల కాపీని జిల్లా ఫోరమ్ రికార్డులలో ఉంచాలని ఆదేశించిన ఎన్‌సిడిఆర్‌సి.. తదుపరి తుది విచారణను జూన్ 22వ తేదీకి వాయిదా వేసింది. అంతవరకు ఈ కేసులో సల్మాన్ ఖాన్‌కు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఎదురుకాకపోవడం గమనార్హం.సెలబ్రిటీల వాణిజ్య ప్రకటనలపై వినియోగదారుల చట్టం ఇటీవల కాలంలో చాలా కఠినంగా వ్యవహరిస్తోంది. ఒక ఉత్పత్తిని ప్రమోట్ చేసేటప్పుడు సదరు స్టార్స్‌కు కూడా బాధ్యత ఉంటుందని చట్టాలు చెబుతున్నా.. ప్రొసీజర్ - పరిధిని దాటి కోర్టులు ఆదేశాలు ఇవ్వకూడదనే కోణంలో ఈ తాజా తీర్పు ఉన్నట్లు కనిపిస్తోంది. జూన్ 22న తదుపరి విచారణలో జాతీయ కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతోందనే అంశంపై అటు సల్మాన్ ఖాన్ అభిమానులతో పాటు లీగల్ వర్గాలలోనూ ఆసక్తి నెలకొంది.



సోషల్ మీడియాలో శివాంగి వర్మ హుందాైన చీరకట్టు లుక్ అందరి మనసులను గెలుచుకుంది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com